1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 309 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 05 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 309 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 05 November 2025 PAGES : 8 PRICE : 3/-

## అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకున్నారా? మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్

**రైతుల పేరుతో వైసీపీ డ్రామాలు చేస్తోందన్న మంత్రి అచ్చెన్నాయుడు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 04)**
చంద్రబాబును విమర్శించే అరత అవినాశ్ రెడ్డికి లేదని వ్యాఖ్య రైతుల పేరు చెప్పి వైసీపీ నేతలు నాటకాలు ఆడుతున్నారని, రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. కడప జిల్లాలో రైతుల సమస్యలు పట్టించుకోని వైఎస్ అవినాశ్ రెడ్డికి ఇప్పుడు రైతులపై ఆకస్మికంగా ప్రేమ పుట్టుకురావడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఉల్లి రైతులను ఆదుకునేందుకు చారిత్రక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఉల్లి రైతులకు హెక్టార్‌కు రూ.50,000 చొప్పున నష్టపరిహారం అందిస్తున్నామని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రూ.104.57 కోట్ల లబ్ధి చేకూరుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు పడిన ఇబ్బందులను అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. “2020లో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉల్లి ధరలు పడిపోతే క్వింటాకు కేవలం రూ.770 మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుంచి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే కొనుగోలు చేసి, వారికి ఇచ్చింది కేవలం రూ.75 లక్షలు మాత్రమే. ఈ విషయం అవినాశ్ రెడ్డి గుర్తుంచుకోవాలి” అని ఆయన అన్నారు.అంతకుముందు టీడీపీ హయాంలో ఉల్లి ధరలు తగ్గినప్పుడు, క్వింటాకు రూ.1200 వెచ్చించి కర్నూలు మార్కెట్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా

## భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు 91శాతం పూర్తి: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 04)**
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు 91.7శాతం మేర పూర్తయినట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. మంగళవారం ఆయన విమానాశ్రయ పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. -మిగతా 2లో

## పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టే విధంగా ప్రోత్సహించాలి: మంత్రి కొండపల్లి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 04)**



విదేశాల్లో స్థిరపడిన పారిశ్రామిక వేత్తలు.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే విధంగా ప్రోత్సహించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. వివిధ దేశాల్లో కీలక స్థానాల్లో పని చేస్తున్న ఎన్నారైలతో ఓ క్లబ్ ఏర్పాటు చేసి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అన్ని అవకాశాలను వారికి వివరించాలన్నారు. నూతన పారిశ్రామిక విధానం, ప్రభుత్వం -మిగతా 2లో

# మంత్రి నారా లోకేశ్ 70వ ప్రజాదర్బార్... వెల్లువెత్తిన జనం

- మంగళగిరిలో 70వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి లోకేశ్
- టీడీపీ కేంద్ర కార్యాలయానికి భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు
- సమస్యల పరిష్కారం కోసం అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు
- చివరి వ్యక్తిని కలిసే వరకు ప్రజాదర్బార్ కొనసాగిస్తామని వెల్లడి




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 04)**
ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం 70వ రోజుకు చేరుకుంది. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తమ సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ఉదయం నుంచే పెద్ద ఎత్తున కార్యాలయానికి చేరుకున్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ప్రజాదర్బార్ నిరంతరాయంగా కొనసాగుతోంది. మంత్రి లోకేశ్ ప్రతి ఒక్కరి వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను ఓపికగా విన్నారు. దాదాపు మూడు గంటల వ్యవధిలోనే ఆయన సుమారు 2 వేల మందిని కలిసి వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.

## ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు... పవన్ కల్యాణ్ కీలక ప్రకటన

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారులకు కేంద్రం భారీ చేయూత**
**ప్రత్యేక సాయం కింద రూ.2000 కోట్లు మంజూరు**
**పనుల నాణ్యతపై రాజీపడొద్దని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 04)**
ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ రహదారుల రూపురేఖలను మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. రాష్ట్రంలోని పల్లెల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్ల పునర్నిర్మాణం కోసం ‘స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్’ (సాస్కీ) పథకం కింద రూ.2,000 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామాల్లో రహదారుల వ్యవస్థను -మిగతా 2లో

## లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్ము దోచుకోలేరు: అమిత్ షా

**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,నవంబర్ 04)**
బిహార్‌లో జంగిల్‌రాజ్ (ఆటవిక పాలన) తిరిగి రావద్దంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కేంద్రమంత్రి అమిత్ షా బిహార్ ఓటర్లను కోరారు. దర్భాంగాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ.. ఇటీవల బిహార్ ప్రభుత్వం మహిళల ఖాతాల్లో జమ చేసిన రూ.10వేలను ఉపసంహరించుకోవాలని ఆర్జేడీ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని తప్పుబట్టారు. ఆ సొమ్మును ఆర్జేడీ నేతలు దోచుకోవాలని చూస్తున్నారంటూ ధ్వజమెత్తారు.



లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్మును దోచుకోలేరన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మోదీ-నీతీశ్ అభివృద్ధి మోడల్‌కు, ఆర్జేడీ, జంగిల్‌రాజ్‌కు మధ్య పోటీ జరుగుతోందని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం బిహార్‌ను సమగ్ర అభివృద్ధి వైపు నడిపిస్తుందన్నారు. బిహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తే ‘మిథిలాంచల్’కు సాగునీరు అందించడానికి, ఆ ప్రాంతంలో వరదలను అరికట్టడానికి, కోషి నది నీటిని -మిగతా 2లో

## పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టే విధంగా ప్రోత్సహించాలి: మంత్రి కొండపల్లి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 04)**
విదేశాల్లో స్థిరపడిన పారిశ్రామిక వేత్తలు.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే విధంగా ప్రోత్సహించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. వివిధ దేశాల్లో కీలక స్థానాల్లో పని చేస్తున్న ఎన్నారైలతో ఓ క్లబ్ ఏర్పాటు చేసి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అన్ని అవకాశాలను వారికి వివరించాలన్నారు. నూతన పారిశ్రామిక విధానం, ప్రభుత్వం అమలు చేసే వివిధ కార్యక్రమాలను వారికి వివరిస్తూ, పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను ఎన్నారై క్లబ్ ద్వారా నిర్వహించాలని మంత్రి సూచించారు. విదేశీ సంస్థలలో కీలక స్థానాల్లో పనిచేసే ముఖ్య కార్యనిర్వహణాధికారులు, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్లు, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్లను ఈ క్లబ్‌లో భాగస్వాములను చేయాలని తెలిపారు.



ఇదే సమయంలో ఏపీ ఎన్ఆర్‌టీ అధ్యక్షుడు, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఈ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో శక్తివంచన లేకుండా కృషి చేయాలని మంత్రి సూచించారు. 135 దేశాల్లో ఉన్న తెలుగువారికి ఎగుమతులు, దిగుమతులపై స్పష్టమైన అవగాహన -మిగతా 2లో

## ట్రంప్ టారిఫ్‌లకు ‘నీల్’ చెక్ పెట్టేనా.. ఎవరీ భారత సంతతి లాయర్..?



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,నవంబర్ 04)**
అమెరికా చరిత్రలోనే అత్యంత కీలకమైన న్యాయవిచారణకు అగ్రరాజ్య సుప్రీంకోర్టు సిద్ధమవుతోంది. టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలపై వాణిజ్య యుద్ధం సాగిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారాలను నిర్ణయించే అంశంపై న్యాయస్థానం బుధవారం (అమెరికా కాలమానం ప్రకారం) విచారణ జరపనుంది. ఈ కేసులో ట్రంప్‌నకు వ్యతిరేకంగా భారత సంతతి అటార్నీ నీల్ కత్యాల్ వాదనలు వినిపించనున్నారు. దీంతో ఆయన పేరు ప్రస్తుతం అంతర్జాతీయ మీడియాలో మార్మోగుతోంది. ఇంతకీ ఎవరాయన?

54 ఏళ్ల నీల్ కత్యాల్ షికాగోలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు భారత్ నుంచి వచ్చిన వలసదారులు. యేల్ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నీల్.. మాజీ అధ్యక్షుడు ఒబామా హయాంలో యూఎస్ సొలిసిటర్ జనరల్‌గా వ్యవహరించారు. ఇప్పటివరకు అమెరికా సుప్రీంకోర్టులో 50కి పైగా కేసులను వాదించారు.

**ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తూ..**
గతంలో పలుమార్లు ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నీల్ న్యాయస్థానాల్లో వాదించిన సందర్భాలున్నాయి. 2017లో ట్రంప్ తొలిసారి అధికారంలో కొన్ని దేశాలపై విధించిన ప్రయాణ ఆంక్షలకు వ్యతిరేకంగా నమోదైన కేసులను నీల్ వాదించారు. ‘ఇంపీచ్: ది కేస్ అగైనెస్ట్ డొనాల్డ్ ట్రంప్’ అనే పుస్తకాన్ని కూడా రచించారు. తాజాగా ట్రంప్ టారిఫ్‌లను -మిగతా 2లో

## డొనాల్డ్ ట్రంప్ అణుపరీక్షల వ్యాఖ్యలు.. స్పందించిన పాకిస్థాన్



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,నవంబర్ 04)**
పాకిస్థాన్ అణ్వాయుధాలను పరీక్షిస్తోందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం స్పందించింది. తామెప్పుడూ ఇతర దేశాల కంటే ముందు అణ్వాయుధాలను -మిగతా 2లో

## తుఫాను బాధిత రైతులందరికీ పంట బీమా వర్తింపజేయాలి: జగన్



**కృష్ణా జిల్లాలో జగన్ పర్యటన**
**తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రైతుల పరామర్శ**
**కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 04)**
టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులందరికీ తక్షణమే పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని వైసీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఈ పథకం ద్వారానే ఉపశమనం లభిస్తుందని ఆయన అన్నారు.
మంగళవారం కృష్ణా జిల్లాలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జగన్, పంట నష్టపోయిన రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుపాను వల్ల 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, కేవలం వరి పంటే 11 లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. -మిగతా 2లో

# మంత్రి నారా లోకేశ్ 70వ ప్రజాదర్బార్... వెల్లువెత్తిన జనం

వినతులు స్వీకరించిన వెంటనే, సంబంధిత సమస్యల పరిష్కారం కోసం మంత్రి లోకేశ్ అక్కడికక్కడే తన సిబ్బందికి, అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. తనను కలిసేందుకు వచ్చిన వారితో ఆయన ఫోటోలు కూడా దిగారు. క్యూలో ఉన్న చివరి వ్యక్తిని కలిసే వరకు ప్రజాదర్బార్ కొనసాగుతుందని మంత్రి కార్యాలయ వర్గాలు స్పష్టం చేశాయి. ప్రజల సమస్యల పరిష్కారానికే తన తొలి ప్రాధాన్యత అని లోకేశ్ తన కార్యాచరణ ద్వారా మరోసారి నిరూపించారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు 91శాతం పూర్తి: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని సీఎం చంద్రబాబు ఓ ఛాలెంజ్‌గా తీసుకున్నారని తెలిపారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా విమానాశ్రయాన్ని పూర్తి చేసే కృతనిశ్చయంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ లేదా జనవరిలో టెస్టింగ్ విమానం ఎగరబోతోందన్నారు."ఎయిర్‌పోర్టు పనులు జోరుగా సాగుతున్నందున ఎకనామిక్ యాక్టివిటీ బాగా పెరుగుతుంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు కేంద్ర బిందువుగా మారనుంది. 5 స్టార్ హోటల్స్ కూడా వస్తున్నాయి. ఉపాధి అవకాశాలు సృష్టించడమే లక్ష్యం. ఏవియేషన్ యూనివర్సిటీ తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. గత 18 నెలల్లో దేశంలో అనేక విమానాశ్రయాలు ప్రారంభించాం. టాక్సీవే, రన్‌వేలు చాలా వేగంగా, నాణ్యతతో నిర్మిస్తున్నాం.

నావిగేషన్, ట్రాఫిక్ కంట్రోల్ పరంగా ఏవియేషన్ విభాగం నుంచి చేయాల్సినవన్నీ చేస్తున్నాం. ఇప్పటికే కొన్ని ఎయిర్‌లైన్స్‌తో సంప్రదింపులు చేస్తున్నాం. కనెక్టివిటీ పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. విశాఖపట్నం ఏఐ హబ్‌గా మారబోతోంది. అందులో ఎయిర్‌పోర్టు కీలకంగా మారబోతోంది. ఈ నెలలో విశాఖలో జరగబోయే పారిశ్రామిక సదస్సులో ఏవియేషన్‌కి సంబంధించిన కంపెనీలను ఆహ్వానిస్తున్నాం. ఈ ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తాం' అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకున్నారా? మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్

రూ.17.22 కోట్ల విలువైన పంటను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని తెలిపారు. "గత ఐదేళ్లుగా రైతుల సమస్యలు మీ కంటికి కనిపించలేదా? ఎన్నికలు, విపత్తులు వచ్చినప్పుడే వైసీపీ నేతలకు రైతులు గుర్తుకొస్తారా? ఐదేళ్లపాటు అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకున్నారా?" అని అచ్చెన్నాయుడు ఘాటుగా ప్రశ్నించారు. రైతుల నష్టపరిహారం ఫైళ్లు పెండింగ్‌లో ఉండటానికి గత ప్రభుత్వ గందరగోళ విధానాలే కారణమని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత అవినాశ్ రెడ్డికి లేదని అచ్చెన్నాయుడు తేల్చిచెప్పారు.

# పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టే విధంగా ప్రోత్సహించాలి: మంత్రి కొండపల్లి

అమలు చేసే వివిధ కార్యక్రమాలను వారికి వివరిస్తూ, పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను ఎన్నారై క్లబ్ ద్వారా నిర్వహించాలని మంత్రి సూచించారు. విదేశీ సంస్థలలో కీలక స్థానాల్లో పనిచేసే ముఖ్య కార్యనిర్వహణాధికారులు, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్లు, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్లను ఈ క్లబ్‌లో భాగస్వాములను చేయాలని తెలిపారు.ఇదే సమయంలో ఏపీ ఎన్ఆర్‌టీ అధ్యక్షుడు, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఈ పెట్టుబడులను ఆకర్షించే

## మొదటిపేజీ తరువాయి

విషయంలో శక్తివంచన లేకుండా కృషి చేయాలని మంత్రి సూచించారు. 135 దేశాల్లో ఉన్న తెలుగువారికి ఎగుమతులు, దిగుమతులపై స్పష్టమైన అవగాహన పెంపొందించడం ద్వారా, రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే వివిధ రంగాల్లోని వస్తువులకు డిమాండ్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. అమరావతిలో నిర్మించ తలపెట్టిన ప్రవాసాంధ్రుల ఐకానిక్ టవర్ నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్ఆర్‌టీ అధ్యక్షుడు వేమూరి రవి కుమార్, సీఈఓ కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు... పవన్ కల్యాణ్ కీలక ప్రకటన

మెరుగుపరచనున్నట్టు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పనులు చేపట్టే కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి పలు దశల్లో నాణ్యతను తనిఖీ చేయడం తప్పనిసరి అని తెలిపారు. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు చేపట్టినా, ఏవైనా అవకతవకలు జరిగినట్టు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.అలాగే, పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.35 కోట్లు కేటాయించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికీ పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే రహదారులను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ట్రంప్ టారిఫ్‌లకు 'నీల్' చెక్ పెట్టేనా.. ఎవరీ భారత సంతతి లాయర్..?

వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేసిన చిన్న వ్యాపారులు, డెమోక్రాట్ పాలిత రాష్ట్రాల కూటమి తరఫున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు.రెండోసారి అధికారంలోకి రాగానే ట్రంప్ మిత్ర, శత్రు భేదం లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై సుంకాలతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికార చట్టాన్ని ఉపయోగించి ట్రంప్ ఈ సుంకాలు విధించారని అమెరికా సర్కారు తెలిపింది. అయితే, ఈ చట్టాన్ని వినియోగించే క్రమంలో అధ్యక్షుడు ఫెడరల్ చట్టాలను ఉల్లంఘించారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ట్రంప్ నిర్ణయాన్ని కొన్ని న్యాయస్థానాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలోనే అమెరికా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై బుధవారం విచారణ జరగనుంది.

**విచారణకు ట్రంప్ దూరం..**

ఈ కేసు విచారణకు ట్రంప్ ప్రత్యక్షంగా హాజరుకావాలని తొలుత భావించారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఆ ఆలోచనను విరమించుకున్నారు. ప్రభుత్వం తరఫున ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ హాజరుకానున్నారు. ఈ కేసు విచారణపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "ఇందులో మేం గెలిస్తే.. ప్రపంచంలోనే అత్యంత సంపన్న, సురక్షితమైన దేశంగా అమెరికా నిలుస్తుంది. ఒకవేళ ఓడిపోతే పేద దేశంగా మారుతుంది. అలా జరగొద్దని భగవంతున్ని కోరుకుంటున్నా" అని రాసుకొచ్చారు.

# తుపాను బాధిత రైతులందరికీ పంట బీమా వర్తింపజేయాలి: జగన్

నష్టపరిహారం ఎగ్గొట్టేందుకే ప్రభుత్వం పంట నష్టం అంచనాలను తూతూమంత్రంగా చేపట్టిందని ఆరోపించారు. ఒక్క రోజులోనే లెక్కింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, కానీ క్షేత్రస్థాయిలో ఏ అధికారి పర్యటించలేదని 25 జిల్లాల రైతులు ముక్తకంఠంతో చెబుతున్నారని అన్నారు. పంటల బీమాను రద్దు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద తప్పు చేశారని, దాని ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జగన్ విమర్శించారు. బీమా ప్రీమియం చెల్లించకపోవడం ప్రభుత్వ తప్పిదమే కాబట్టి, బకాయిపడ్డ రూ.600 కోట్లను ప్రభుత్వమే చెల్లించి, రాబోయే రబీ సీజన్‌కు కూడా ప్రీమియం కట్టాలని డిమాండ్ చేశారు. ఈ 18 నెలల సంకీర్ణ ప్రభుత్వ పాలనలో 16 సార్లు తుపానులు, కరవు వంటి విపత్తులు వచ్చినా రైతులకు అండగా నిలవలేదని మండిపడ్డారు."రైతులు తీవ్ర కష్టాల్లో ఉంటే, చంద్రబాబు ఏరియల్ సర్వే చేసి లండన్ వెళతారు... ఆయన కుమారుడు లోకేశ్ ఏమో ముంబైలో క్రికెట్ మ్యాచ్ చూస్తారు.... రైతులను గాలికి వదిలేశారు" అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రెండేళ్లుగా ఇస్తానన్న రూ.20,000 ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా కేవలం రూ.5,000 ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.తమ ప్రభుత్వ హయాంలో ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమాను సకాలంలో అందించామని గుర్తుచేశారు. "మేము అధికారంలో ఉన్నప్పుడు 85 లక్షల మంది రైతులకు ప్రీమియం చెల్లించాం. రూ.3,000 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాం. మొత్తం రూ.78,000 కోట్లు రైతుల కోసం ఖర్చు చేశాం. కానీ, ఈ ప్రభుత్వం కేవలం బ్యాంకు రుణాలు తీసుకున్న 19 లక్షల మందికి మాత్రమే బీమా వర్తింపజేసి మిగతా వారిని వదిలేసింది" అని జగన్ వివరించారు. ప్రభుత్వం ప్రీమియం చెల్లించడంలో విఫలమైనందున, నష్టపోయిన రైతులందరికీ బీమా మొత్తాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# డొనాల్డ్ ట్రంప్ అణుపరీక్షల వ్యాఖ్యలు.. స్పందించిన పాకిస్థాన్

పునరుద్ధరించబోమని స్పష్టం చేసింది. రష్యా, చైనా, ఉత్తర కొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయని ట్రంప్ ఇటీవల అన్నారు.ఈ విషయమై పాకిస్థాన్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి అంతర్జాతీయ మీడియాతో మాట్లాడుతూ, అణు పరీక్షలు నిర్వహించిన మొదటి దేశం పాకిస్థాన్ కాదని, అదేవిధంగా అణు పరీక్షలను తిరిగి ప్రారంభించే మొదటి దేశంగానూ తాము ఉండబోమని స్పష్టం చేశారు.

ట్రంప్ వ్యాఖ్యలపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ స్పందిస్తూ, బాధ్యతాయుతమైన అణ్వాయుధ దేశంగా చైనా ఎల్లప్పుడూ ఆత్మరక్షణ అణువ్యూహాన్ని సమర్థిస్తుందని అన్నారు. అణు పరీక్షలు నిలిపివేయాలనే విషయంలోనూ తాము అదే నిబద్ధతకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

# లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్ము దోచుకోలేరు: అమిత్ షా

ఉపయోగించుకోవడానికి మొత్తం రూ.26,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్నారు. ఎన్డీఏతోనే బిహార్ అభివృద్ధి.. రాజ్‌నాథ్ సింగ్ ఎన్డీఏ ప్రభుత్వ పాలనలోనే బిహార్ అభివృద్ధి బాటలో నడుస్తుందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వైశాలి జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఆర్జేడీ నేతలు తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి కావాల్సిన డబ్బు వారికి ఎక్కడినుంచి వస్తుందని ప్రశ్నించారు. యూపీఏ పాలనలో, కేంద్రం బిహార్‌కు రూ.2 లక్షల కోట్లు మాత్రమే ఇచ్చిందని.. ఎన్డీఏ పాలనలో మోదీ ప్రభుత్వం పదేళ్లలో రూ.15 లక్షల కోట్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడం గురించి ఎన్డీఏ మాత్రమే ఆలోచించగలదని ఆర్జేడీ కాదని విమర్శించారు.

# పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టే విధంగా ప్రోత్సహించాలి: మంత్రి కొండపల్లి

పెంపొందించడం ద్వారా, రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే వివిధ రంగాల్లోని వస్తువులకు డిమాండ్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. అమరావతిలో నిర్మించ తలపెట్టిన ప్రవాసాంధ్రుల ఐకానిక్ టవర్ నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్ఆర్‌టీ అధ్యక్షుడు వేమూరి రవి కుమార్, సీఈఓ కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక కృత్రిమ మేధా సాంకేతికతలో ముందంజలో కిట్స్ విద్యార్థులు




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 4)**

కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (కిట్స్), మార్కాపురంలోని సైన్స్, హ్యూమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో, జియో కంపెనీ, మార్కపూర్ సహకారంతో "గూగుల్ జెమిని , అకడమిక్స్‌లో ఏఐ టూల్స్ వినియోగం" అనే ఉచిత డెమో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏఐ (కృత్రిమ మేధా) ఆధారిత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యారంగంలో ఎలా ఉపయోగించుకోవాలో, విద్యార్థులు తమ చదువుల పద్ధతులు, ప్రాజెక్టులు, పరిశోధనల్లో ఈ టూల్స్ ద్వారా ఎలా ముందంజలో నిలవగలరో నిపుణులు స్పష్టంగా వివరించారు. వక్తలు గూగుల్ జెమిని వంటి శక్తివంతమైన ఏఐ టూల్స్ వినియోగ విధానాలను ప్రత్యక్షంగా ప్రదర్శించి, అకడమిక్స్ లో వాటి ఉపయోగాన్ని వివరించారు. ఈ శిక్షణ విద్యార్థుల్లో టెక్నాలజీ పట్ల ఆసక్తి పెంపొందించి, ఆధునిక సాంకేతిక ప్రపంచంలో వారిని ముందుండే స్థాయికి తీసుకెళ్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కృత్రిమ మేధా సాంకేతికతను సరిగ్గా అర్థం చేసుకోవడమే కాకుండా, దాన్ని తమ విద్యా ప్రయోజనాలకు అన్వయించుకునే నైపుణ్యం కూడా పొందారు. ఉపాధ్యాయులు కూడా ఏఐ ఆధారిత పాఠ్యక్రమాల ప్రాముఖ్యతను చర్చిస్తూ, విద్యా విధానాల్లో డిజిటల్ సాధనాల వాడకం ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించారు. కిట్స్ నుంచి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన జియో కంపెనీ, మార్కాపూర్ ప్రతినిధులకు, అలాగే పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత విభాగాల వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తోంది. ఈ కార్యక్రమం కిట్స్ విద్యార్థులను తాజా టెక్నాలజీని ఆచరణలో ఉపయోగించే ముందస్తు నాయకులుగా తీర్చిదిద్దడంలో మరో ముఖ్యమైన అడుగు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల్లో సాంకేతిక అవగాహనను పెంపొందించే దిశగా ఇలాంటి మరిన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడానికి సంస్థ సంకల్పించింది.




# చీమకుర్తి మండలంలో జరిగిన వివాదం

## రెండు కులాల మధ్య వివాదం కాదు

## కేవలం పొలం వద్ద, వ్యక్తుల మధ్య ఘర్షణ

## పోలీసులు వెల్లడి

## వదంతులు నమ్మొద్దని, గ్రామంలో పరిస్థితి పూర్తిగా సాధారణం

**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, నవంబర్ 4)**

నవంబర్ 3వ తేదీకి ముందు చీమకుర్తి మండలం, బండ్లమూడి గ్రామానికి చెందిన సిరిగిరి సుబ్బారెడ్డి అనే వ్యక్తి గొర్రెలు అదే గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన కంట్లం యేసుదాసు సరుగుడు మొక్కల పొలంలోకి వెళ్లి మొక్కలను నాశనం చేశాయి. ఈ విషయంపై నవంబర్ 3వ తేదీ ఉదయం 7 గంటల సమయంలో యేసుదాసు తన భార్యతో కలిసి సిరిగిరి సుబ్బారెడ్డి ఇంటికి వెళ్లి ఈ విషయం గురించి అడగగా, అతను సరైన సమాధానం చెప్పలేదు. అనంతరం అదే రోజు ఉదయం 10.30 గంటల సమయంలో యేసుదాసు, అతని బంధువులు బండ్లమూడి గ్రామ బస్‌స్టాండ్ కేంద్రానికి వెళ్లి రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తులపై గొడవకు దిగారు. ఈ సందర్భంలో ఒబులరెడ్డి అనే వ్యక్తి రెండు వర్గాల మధ్య సమన్వయం చేయడానికి ప్రయత్నించగా, కంట్లం కోటయ్య ఓబులరెడ్డి పై కర్రతో దాడి చేశారు. దీంతో ఇరువర్గాలు ఒకరినొకరు చేతులు, కర్రలతో కొట్టుకోవడంతో ఇరువైపులా పలువురికి రక్త గాయాల య్యాయి. సంఘటన స్థలం ఎస్సీ కాలనీ నుండి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. గాయపడిన వారిని ఓంగోలు జీజీహెచ్ , చీమకుర్తి సీహెచ్‌సీ ఆసుపత్రులకు తరలించారు. హాస్పిటల్ నుండి వచ్చిన స్టేట్మెంట్ ప్రకారం చీమకుర్తి పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేశారు. చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో జరిగిన గొడవ విషయమై పోలీసులు వివరాలు వెల్లడిస్తూ ఈ గొడవ గొర్రెల వివాదం దగ్గర మొదలైనంది. ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత కారణాలతో మాత్రమే జరిగిందని, రెండు కులాల మధ్య వివాదం కాదన్నారు. రెండు కేసులు విచారణలో ఉన్నవి. ప్రజలు ఎటువంటి వదంతులు లేదా తప్పుడు సమాచారాన్ని నమ్మరాదని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఫేక్ న్యూస్‌కి లోనుకావద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా సాధారణంగా ఉందని తెలిపారు. సంఘటనకు సంబంధించి ఏదైనా సమాచారం సంబంధిత అధికారుల వద్ద నుండి ధ్రువీకరించుకోవచ్చన్నారు. చీమకుర్తి సీఐ ఆధ్వర్యంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి, గ్రామంలో శాంతి భద్రతలను కట్టుదిట్టం చేశామని, ఏవైనా సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా పహారా నిర్వహిస్తున్నారు. తప్పుదారి పట్టించే సమాచారం, వదంతులు లేదా కుల విభేదాలు రేకెత్తించే పోస్టులు సోషల్ మీడియాలో ప్రచారం చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు హెచ్చరించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## డిఆర్‌సి సమావేశానికి పూర్తిస్థాయి సమాచారంతో సన్నద్ధం కావాలి

### కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)

జిల్లా సమీక్ష కమిటీ (డిఆర్‌సి) సమావేశానికి పూర్తిస్థాయి సమాచారంతో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు.

# మీ కోసం అర్జీల స్టేటస్ పరిశీలించడమే అధికారుల ప్రధమ పని

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)

ప్రతిరోజూ కార్యాలయానికి రాగానే ' మీకోసం ' అర్జీల స్టేటస్ పరిశీలించటమే ప్రధమపనిగా పెట్టుకోవాలని పలువురు జిల్లా స్థాయి అధికారులకు కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. మీకోసం అర్జీలు పరిష్కారం అవుతున్న తీరుపై సంబంధిత విభాగ అధికారులతో మంగళవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన సమీక్షించారు. అర్జీల ఆడిట్, సకాలంలో పరిష్కారం, రీఓపెన్ కాకుండా చూడడం, అర్జీదారులతో అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ఆరా తీశారు. సమస్యలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించడంతోపాటు అర్జీదారులతో మాట్లాడే తీరు కూడా గౌరవప్రదంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ' మీకోసం ' కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కోణంలో అర్జీదారులకు ఫోన్ చేసి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రధానంగా రెవెన్యూ, పంచాయతీ, విద్య, రోడ్లు భవనాల శాఖలకు సంబంధించిన అర్జీలు పెండింగ్లో ఉంటున్నట్లు మీకోసం విభాగ జిల్లా నోడల్ ఆఫీసర్ మాధురి ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సకాలంలో అర్జీలను పరిష్కరించడంలో జాప్యం చేస్తున్న విభాగాలను, అధికారుల వివరాలను ప్రతిరోజూ తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆమెను ఆదేశించారు. అర్జీలను పరిష్కరించడంలో జాప్యం చేస్తున్న హనుమంతునిపాడు, పుల్లలచెరువు తాసిల్దారులతో కలెక్టర్ అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడారు. డిపిఓ వెంకటేశ్వరరావు, డీఈవో కిరణ్ కుమార్, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ. రవి నాయక్ లను కూడా తన చాంబర్ కు పిలిపించి అర్జీల పరిష్కారంలో జాప్యం ఎంత మాత్రమూ సరికాదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మీకోసం అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ కృష్ణమోహన్, సూపరింటెండెంట్ నాగజ్యోతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందించిన మార్కాపురం ఎమ్మెల్యే సతీమణి కందుల వసంత లక్ష్మి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్4)

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో జాయిన్ అయి చికిత్స తీసుకొని ఆర్థిక పరిస్థితి బాగాలేక మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కలిసి సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసిన మీదట మంగళవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి వారికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను పట్టణంలో స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి అందజేసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొదిలి తెలుగుదేశంపార్టీ నాయకురాలు షేక్ షేహనాజ్ ఇటీవల కాలికి శస్త్ర చికిత్స తీసుకొన్న నేపథ్యంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి వారిని పరామర్శించి ఆప్యాయంగా పలకరించి ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం పొదిలి మండల తెలుగుదేశంపార్టీ మాజీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి సతీమణిని వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితుల పై వాకాబు చేసి ఆప్యాయంగా పలకరించారు. సీఎం సహాయనిధి చెక్కులు పొందిన వారిలో పట్టణంలోని బోట్ల శ్రీనివాసరావుకి రూ.40,000లు, బొప్పరాజు ముసలయ్యకి రూ.42,500, అయినబత్తిన లక్ష్మికి రూ.1,09,051, చేజ శ్రీనుకి రూ.20,993, సింగంశెట్టి కోమలికి రూ.20,000, కనుమల్ల రఘు క్రాంతి కుమార్‌కి రూ.31,214, గుజ్జుల నాగిరెడ్డికి రూ.58,000, షేక్ కరిష్మా కి రూ.25,655, కట్టా సీతమ్మకి రూ.41,870, ఉమ్మక సురేంద్రకి రూ.72,283, ఉప్పు శ్రీనివాస్‌కి రూ.1,61,652, గొంగటి సువర్ణకి రూ.42,450, వెరసి మొత్తం రూ.6,65,558లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అద్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, ముల్లా ఖుద్దూస్, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, పొదిలి ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, పొదిలి శివాలయం ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), మాజీ శివాయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, ముస్లిం మైనార్టీసెల్ జిల్లా అద్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మీగడ ఓబుల్‌రెడ్డి, మీగడ ఈశ్వర్‌రెడ్డి, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, ఎస్సీ సెల్ నగర పంచాయతీ అధ్యక్షులు జ్యోతి మల్లిఖార్జున, సోమయ్య, తలమల్ల వెంకట్రావు, తానికొండ వెంకట్రావు, గొంట్ల రవికుమార్, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, గునుపూడి మాధవి, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)






# విధి నిర్వహణలో మరణించిన కానిస్టేబుళ్ల కుటుంబానికి పోలీసుల ఆర్థిక చేయూత

### మరణించిన సహోద్యోగుల కుటుంబానికి పోలీస్ సిబ్బంది బాసటగా నిలవడం అభినందనీయం

### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)

ప్రకాశం జిల్లా పోలీస్ శాఖలో స్పెషల్ పార్టీ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దూదేకుల మాబు సుభానీ 2024 అక్టోబర్ 19న చీమకుర్తి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. తన కుటుంబానికి ఆర్థిక చేయూతగా 2020 బ్యాచ్‌కు చెందిన పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ, స్వాట్ టీమ్, పీఎస్‌వోలు, ఏఆర్ సిబ్బంది స్వచ్ఛందంగా సేకరించిన రూ.2,46,000ను మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మరణించిన కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా నిలుస్తుందని, ఏవైనా సమస్యలు ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని తెలిపారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ చనిపోయిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమంకు అన్ని చర్యలు తీసుకొని వారికి అన్నీ విధాల (తరువాయి 4లో...)



# కనిగిరిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై దాడులు

### కఠిన చర్యలు తప్పవని మునిసిపల్ కమీషనర్ హెచ్చరిక





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 4)**
ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కనిగిరి పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు తయారు చేసినా, నిల్వ ఉంచినా, పంపిణీ చేసినా కఠిన చర్యలు తప్పవు అని మునిసిపల్ కమీషనర్ పి. కృష్ణ మోహన్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం పురపాలక సంఘం పరిధిలోని కూరగాయల దుకాణాలు, బేకరీలు, నిత్యావసర దుకాణాలు తదితర వ్యాపార కేంద్రాల్లో ప్లాస్టిక్ కవర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా అధికారులు 20 కిలోల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని రూ.10,000 జరిమానా వసూలు చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అమ్మిన, నిల్వ ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి, దుకాణాలను సీజ్ చేస్తామమన్నారు. ఎన్ని సార్లు చెప్పినా కొంతమంది పద్ధతి మార్చుకోవట్లేదని, ఈ సారి ప్లాస్టిక్ కవర్లు దొరికితే షాపు సీజ్ చేసి మూసేస్తామని కమిషనర్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, సచివాలయ సానిటరీ సెక్రటరీలు, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో పొలం పిలుస్తుంది







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 4)**
మండలంలోని కంభాలపాడు , నందిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలసంద, కంది పంటల పరిశీలించారు. ప్రస్తుత సాగులో ఉన్న కంది పంటలో అక్కడక్కడ వెర్రి తెగులు లక్షణాలు లేత ఆకుల మీద గమనించడమైనది ఈ తెగులు నల్లి ద్వారా వ్యాప్తి చెందుతుందని ముందు జాగ్రత్తగా నివారణకు రైతు సోదరులు అందరూ ప్రోప్రగైట్ (ఓమైట్ )అనే మందును 2 ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసి నివారించవచ్చునని ఆయన తెలిపారు. ఈ పంటలలో శనగ పచ్చ, పురుగును గమనించడం జరిగింది. ఈ పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు లేత ఆకులు మీద ఎక్కువగా రంధ్రాలు నష్టం కలుగ చేయును ఈ పురుగు నివారణకు ఎకరానికి 10 చొప్పున లింగాకర్షకబుట్టలు పంట కంటే ఒక అడుగు ఎత్తులో అమర్చుకోవడం వలన మగరెక్కల పురుగులను ఆకర్షించడం ద్వారా పురుగు ఉధృతి తగ్గించవచ్చును. అదేవిధంగా పురుగులను తినే పక్షులు వాలటానికి వీలుగా పంగల కర్రలను పెట్టడం వలన వీటిపై పక్షులు కూర్చొని పొలంలో పురుగులను తింటాయన్నారు. పురుగుల ఉధృతి ఎక్కువగా గమనించిన వెంటనే వేప నూనె 500 ఎంఎల్‌తోపాటు క్లోరిఫైరిఫాస్ 500ఎంఎల్ లేదా నోవల్యూరాన్ 200ఎంఎల్ లేదా ఫ్లూబెండమైడ్20డబ్ల్యూజీ 40 గ్రాములు లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 80గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి మందును మార్చి మార్చి వారానికి ఒక సారి పిచికారి చేసి నివారించాలని ఆయన కోరారు. అదేవిధంగా వ్యసాయ అధికారి, పొదిలి వారు మాట్లాడుతూ బ్లాక్ బర్లి పొగాకు సాగును ఈ ఖరీఫ్ మరియు రబీ 2025-26 సీజన్లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాగును నిషేదిస్తూ జీవో నం.740 ని విడుదల చేయడం జరిగిందని. కావునబ్లాక్ బర్లీ పొగాకు సాగు ఏ రైతు కూడా సాగు చెయ్య కూడదని రైతులకి తెలిపారు. అదేవిదంగా వైట్ బర్లీ సాగుచేసేటువంటి రైతులందరూ ముందస్తుగా సంబంధిత కంపెనీ వారిని సంప్రదించి సాగుకు సంబందించిన అంగీకార పత్రం తీసుకొని మాత్రమే నారు లేదా పంట సాగు చెయ్యాలి అని అలా కానీ యెడల సాగు రైతులు మరలా కొనుగోలు సమయం లో ఇబ్బందులు ఎదురైతాయని అలాంటి సమస్యలు రాకుండా ముందుగా అంగీకార పత్రాలు తీసుకొని రైతులు సాగుచేయ్యాలని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందించిన మార్కాపురం ఎమ్మెల్యే సతీమణి కందుల వసంత లక్ష్మి















# కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పోలీసు నిబంధనలు పాటించాలి

### ఆలయాల వద్ద తొక్కిస్తులాట జరగకుండా కమిటీ సభ్యులు క్యూలైన్లను ఏర్పాటు చేసి, జాగ్రత్తలు తీసుకోవాలి
### కనిగిరి సీఐ ఖాజావలి

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 4)**
కార్తీక మాసం పవిత్రత నేపథ్యంలో ఈనెల 5న జరిగే కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆదేశాల మేరకు భక్తుల రద్దీ అధికంగా ఉండే ఆలయాలు, నదులు, చెరువుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కనిగిరి సీఐ ఖాజావలి తెలిపారు. ముఖ్యంగా పుణ్యస్నానాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. అధిక రద్దీ ఉన్న ఆలయాల్లో ఆలయ కమిటీల నిర్వాహకులు క్యూ లైన్లలో తోపులాటలు జరగకుండా ఓపికతో, ప్రశాంతంగా దర్శనం, పుణ్య స్థానాలు వంటివి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు ముఖ్యంగా దీపాలు వెలిగించే సమయంలో ఇతర వస్తువులు లేదా వ్యక్తులకు అంటుకోకుండా అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా కనిగిరి సర్కిల్ పరిధిలో తుఫాన్ ప్రభావం వల్ల వాగులు, చెరువులు కు అధికంగా నీరు వచ్చి చేరిందన్నారు. నదులు, వాగులు, చెరువుల వద్ద పుణ్యస్నానాలు చేసేటప్పుడు లోతైన ప్రాంతాలకు వెళ్ళరాదన్నారు. కార్తీక పౌర్ణమితో పాటు రానున్న మరో రెండు కార్తీక సోమవారాలు ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు

### ప్రశంస పత్రాలను అందచేసిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)**
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధిలో పోలీస్ సిబ్బందికి, వివిధ కళాశాలు, పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డిబేట్ పోటీలలో విజేతలగా నిలిచిన వారికి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు నగదు బహుమతులను, ప్రశంస పత్రాలను అందజేశారు. పోలీస్ సిబ్బందికి "ప్రస్తుత కాలంలో పోలీసు వ్యవస్థలో సాంకేతికత పాత్ర", విధ్యార్థులకు "లైంగిక నేరాల నుండి మహిళలు మరియు పిల్లల రక్షణలో విద్యార్థుల పాత్ర"అనే అంశాలపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. లిలిప్రథమ బహుమతికి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతి రూ.2 వేలు ప్రకారం నగదు బహుకరించారు.

**వ్యాస రచన స్కూల్, కాలేజీ విద్యార్థులలో విజేతలు :** వై.జాన్సీ, (పదో తరగతి, డీఆర్ఆర్ఎం హై స్కూల్, ఒంగోలు), వి అను (9వ తరగతి,వి.బి.వి.స్కూల్, దొనకొండ), ఐ పూజిత (పదో తరగతి, జెడ్పీహెచ్ హైస్కూల్, మద్రిపూడి)

**వ్యాస రచన పోలీస్ సిబ్బందిలో విజేతలు:** రామ మూర్తి (హెచ్‌సీ 1816, ఒంగోలు టు టౌన్ పియస్), జి యోనా (పీసీ- 1186, స్పెషల్ పార్టీ), ఆర్ కె కుమార్ (హెచ్‌సీ 531, మద్దిపాడు పీఎస్)

**వ్యాస రచన పోలీస్ పిల్లలు విజేతలు**

కె మనోజ్ఞ పిసి.1523, డీఏఆర్, ఒంగోలు (పదో తరగతి, అపెక్స్ హై స్కూల్), సాయి నిహారిక పీసీ 701 ఎస్ఎన్‌పాడు పియస్, (నారాయణ ఈ -టెక్నో, హై స్కూల్, 9 క్లాస్), హీనా పీసీ 3935, డీఏఆర్ ఒంగోలు. (పదో తరగతి, అపెక్స్ హై స్కూల్).

**డిబేట్ కాంపిటీషన్ లో స్కూల్, కాలేజీ విద్యార్థులలో విజేతలు**

కె అర్చన (9వ తరగతి, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, ఒంగోలు), యన్ చంద్రిక (9వ తరగతి, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, ఒంగోలు), జాయ్ శ్రీ (పదో తరగతి, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, ఒంగోలు). ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ పోలీస్ అమరవీరులకు నివాళిగా వారి త్యాగాలను యువతకు పరిచయం చేయడానికి నిర్వహిస్తున్న ప్రేరణాత్మక కార్యక్రమాల్లో వ్యాసరచన పోటీలు ముఖ్యమైన భాగమని అన్నారు. ఈ వ్యాసరచన పోటీలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించామని, పోలీసు సిబ్బంది, విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని అద్భుతంగా రాసారని విజేతలను అభినందించారు. విద్యార్థులు మంచి అలవాట్లు, క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు క్రీడల్లో పాల్గొని సృజనాత్మక ప్రతిభను వెలికితీయాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, ఆర్ఐలు రమణరెడ్డి, సీతారామిరెడ్డి, డి సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# డిఆర్‌సి సమావేశానికి పూర్తిస్థాయి సమాచారంతో సన్నద్ధం కావాలి



ఈ నెల ఏడో తేదీన డిఆర్‌సి సమావేశం ఉన్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలిసి వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మంగళవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తయారు చేయడం పై చర్చించారు. జిల్లాలో ఇటీవలి తుఫాన్ ప్రభావం, వివిధ రంగాలలో నష్టం, వాటి అంచనాల రూపకల్పన, తదితర అంశాల పై పూర్తిస్థాయి సమాచారంతో సమావేశానికి సిద్ధం కావాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

# విధి నిర్వహణలో మరణించిన కానిస్టేబుళ్ల కుటుంబానికి పోలీసుల ఆర్థిక చేయూత

అండగా ఉంటామని తెలిపారు. తమ సహోద్యోగులు విధి నిర్వహణలో మరణించిన కుటుంబానికి పోలీసు సిబ్బంది ఆర్థిక సహాయం అందించి అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ కె. శ్రీనివాసరావు, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, డి సురేష్, సిబ్బంది, మరణించిన సుభానీ తండ్రి దూదేకుల వల్లి, తమ్ముడు శేషావల్లి పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ పద్ధతిలో నియామక పత్రాలు అందజేత

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయం ప్రకాశం జిల్లా ఒంగోలు నందు కొత్తగా కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలు ఇవ్వటం జరిగినది ఈ ఉద్యోగాలు ఇచ్చు విషయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రకాశం జిల్లా వారు ఎలాంటి సమస్యలకు చోటు ఇవ్వకుండా స్వచ్ఛంగా ఎక్కడ కూడా చిన్న పొరపాటు కూడా లేకుండా హానెస్ట్ గా మంగళవారం ఉదయం ఎస్ఎన్ ఎఫ్ఎన్‌వో ఎస్ఏడబ్ల్యూ పోస్టులకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రకాశం జిల్లా వారికి కొత్తగా పోస్టింగ్ తీసుకున్నవారు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# బండ్లమూడి గ్రామ దళితుల పై జరిగిన దాడిని సిపిఎం ఖండిస్తోంది

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)

చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో ఆధిపత్య కులానికి చెందిన ఒనిపెంట శ్రీనివాసులురెడ్డి, గోపిరెడ్డి బాల ఓబుల్‌రెడ్డి సమక్షంలో వారి అనుచరులు మూకుమ్మడిగా దళితులపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్లు ఎస్ కె మాబు సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి తెలియజేశారు. మంగళవారం సిపిఎం బృందం ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బండ్లమూడి దళితులను పరామర్శించింది. వైద్యం పొందుతున్న బాధితులకు భరోసాగా సిపిఎం ఉంటుందని తెలిపారు. రిమ్స్ సూపర్నెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావును కలసి మెరుగైన వైద్యం చేయాలని కోరారు. అనంతరం బండ్లమూడి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాలను కలసి భరోసా ఇచ్చారు. గొర్రెలు మేసిన దళితుల పొలాన్ని పరిశీలించారు. దళితులపై దాడులు చేసే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, దళితులపై జరుగుతున్న అణచివేతల పట్ల మౌనం వహించడం కూడా నేరమేనని అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులు రోజురోజుకీ పెరుగుతున్నాయని. ఇటువంటి ఘటనలు కూటమి ప్రభుత్వం హయాంలో పదేపదే జరగడం బాధాకరమైన విషయమని, దాడికి గురైన బాధితుల వెంటే ప్రభుత్వం నిలిచి వారికి న్యాయం చేయాలని కోరారు. అలాగే దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేసి, సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ బండ్లమూడి గ్రామాన్ని సందర్శించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దళితుల భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని, గ్రామంలో శాంతి భద్రతలను పటిష్ఠం చేయాలని సిపిఎం ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిసిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బంకా సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, సిపిఎం చీమకుర్తి మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం చీమకుర్తి మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి మోజేష్, టి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 4)

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కనిగిరి డిఎస్పీ సూచనలతో ఈ మధ్యకాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా పెద్ద చెర్లోపల్లి మండలంలోని అలవలపాడు గ్రామం వద్ద ఎస్ఐ జి కోటయ్య వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ బస్సులు, లారీలు, ట్రాక్టర్లు, ఇతర హెవీ వాహనాలకు సంబంధించిన రికార్డులను చెక్ చేయడంతో పాటు ఇన్సూరెన్స్ లేని వాహనాలను, నిబంధనలను పాటించని వాహనాలకు అధిక మొత్తంలో జరిమానాలు విధించి వెంటనే కట్టించడం జరిగింది. అదే విధంగా ప్రతి ఒక్క వాహనదారుడు తమ, తమ వాహనాలకు సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్‌ను తప్పనిసరిగా డ్రైవర్‌తో పాటు ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అధిక వేగంతో వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారణం కావద్దని వారికి తెలియజేశారు.





# అపరాల పంటలలో కలుపు యాజమాన్య పద్ధతులు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 4)

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హనుమంతునిపాడు , ఆవులవారిపల్లి గ్రామాలలో మంగళవారం నాడు జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో క్షేత్ర పరిశీలన, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వనమా రవికుమార్ రైతులతో మాట్లాడుతూ మంథా తుఫాను ప్రభావంతో అధిక వర్షాలకు లోనైన అపరాల పంట పొలాలలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వలన మొక్కలు భూమిలో నుండి పోషకాలను సంగ్రహించే శక్తి కోల్పోయి పసుపు రంగులోకి మారి చనిపోయే అవకాశం ఉంది కాబట్టి మొక్కలకు పిచికారీ రూపంలో పోషకాలను అందించాలి అని తెలిపారు. ఇందుకోసం ఒక లీటరు నీటికి 10 గ్రాముల 19:19:19 లేదా 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ (13-0-45) తోపాటు 3 గ్రాముల అన్నభేది మరియు అర గ్రాము నిమ్మ ఉప్పు చొప్పున కలిపి మొక్కలపై పిచికారి చేసుకున్నట్లయితే పంటలను కాపాడుకోవచ్చును అని తెలిపారు. అలాగే అధిక వర్షాల సమయంలో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది కాబట్టి కంది వంటి పంటలలో అంతర కృషి చేసి కలుపు ను నిర్మూలించుకోవాలి అని తెలిపారు. ఒకవేళ అంతరకృషి సాధ్యపడని పరిస్థితులలో కంది మరియు మినుము పంటలో సూచించిన కలుపు నివారణ మందులు అయినటువంటి క్విజలోఫాప్ ఇథైల్ 5% ( టర్గా సూపర్) 400 మిల్లీలీటర్లు ఒక ఎకరాకు లేదా ఫెనాక్సా ప్రాప్ ఇథైల్ 9% (విప్ సూపర్) 250 మిల్లీ లీటర్లు ఒక ఎకరాకు చొప్పున 200 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేసుకున్నట్లయితే సన్న ఆకు కలుపును నివారించుకోవచ్చు అని తెలిపారు. అలాగే వెడల్పాకు గడ్డి ఉన్నప్పుడు ఒక ఎకరాకు 200 మిల్లీలీటర్ల ఇమజితఫైర్ ( పర్స్యూట్ ) మందును నీటితో కలిపి పిచికారి చేసుకున్నట్లయితే కలుపును సమర్ధవంతంగా నిర్మూలించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, స్థానిక నాయకులు గంట శ్రీనివాసరెడ్డి, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, కూడలి దశరథ, ఆవుల బాల కాశిరెడ్డి, వ్యవసాయ సహాయకులు కొండ నవ్య, రైతులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా బలసాని కోటయ్య



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 4)

మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామానికి చెందిన బలసాని కోటయ్య కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రెండవసారి కనిగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు శాలువ కప్పి పూలమాలవేసి సత్కరించారు. పార్టీకి కష్ట పడి పని చేసిన కార్యకర్తను తెలుగుదేశం ఎప్పుడూ గుర్తిస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షం అన్నారు. ఈ సందర్భంగా బలసాని కోటయ్య మాట్లాడుతూ తన పై నమ్మకంతో నాకు రెండవసారి ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించినందుకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి ఎంతో రుణపడి ఉంటానని, అలాగే బాధ్యత వహించి తన వంతు తెలుగుదేశంపార్టకి వన్నె తెచ్చే విధంగా తోడ్పడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, జిల్లా నాయకులు తాతపూడి బుజ్జి, దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, సుమిత్ర, తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, హనుమంతునిపాడు ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, యల్నాటి ప్రభుదాస్, బలసాని నిఖిలేష్, కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలకు చెక్ భారీ వాహనాల తనిఖీలు చేపట్టిన ఎస్సై నరసింహారావు

(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 4)



ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టే ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, కంభం ఎస్ఐ నరసింహారావు కంభం - మార్కాపురం ప్రధాన రహదారిపై భారీ వాహనాలు, ప్రైవేట్, ఆర్టీసి బస్సులు, లారీలను ప్రత్యేకంగా తనిఖీ చేశారు.




### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఇటీవల కాలంలో భారీ వాహనాల నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, ఎస్సై నరసింహారావు వాహన పత్రాలు, ఫిట్‌నెస్, లైసెన్స్‌లు, అధిక వేగం మరియు ఓవర్‌లోడ్ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై నరసింహారావు మాట్లాడుతూ, వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించవద్దని, ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల ఈ చొరవను స్థానిక ప్రజలు, ప్రయాణికులు స్వాగతిస్తూ, ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగించాలని కోరారు.

## మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ పోరు బాట

### కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మండల యువ నాయకులు సేనారెడ్డి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 4)

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఉత్తర్వులను వెను వెంటనే రద్దుచేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దారవీడు మండలం చట్టమిట్ట గ్రామంలో వైయస్సార్ సీపీ యువ నాయకులు ఎరువా సేనా రెడ్డి పాల్గొని కోటి సంతకాల ప్రజా ఉద్యమం ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. అనంతరం మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేస్తే పేద ప్రజలకు అందని ద్రాక్షల మిగిలిపోతుందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసి నారావారి నకిలీ మద్యాన్ని అమ్మటం మంచి పద్దతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల స్థాయి చెకుముకి సంబరాలు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 4)**

మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చెకుముకి సంబరాలు నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 6 ప్రభుత్వ పాఠశాలలు , ఒక ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ముండ్లమూరి వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచారు.కే. అగ్రహారం ప్రవేట్ పాఠశాల తరుపున శ్రీ విద్యానికేతన్ పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలోని మూఢ విశ్వాసాలను పార జోలి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక డివిజన్ కార్యదర్శి ఎస్.కె మహబూబ్ బాషా, ఉన్నాం వెంకట్రావు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముప్పాళ్ళ, సింగరబోట్లపాలెంలో పొలం పిలుస్తుంది

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 4)**

మండలంలోని ముప్పాళ్ళ, సింగరబోట్ల పాలెం గ్రామాలలో మంగళవారం వ్యవసాయ అధికారి వడ్డే రాము అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రాము మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖలో రైతులకు శనగ విత్తనాలు 25% రాయితీతో క్వింటాకు రూ5850 చొప్పున కేఏకే 2, జేజి 11 అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులు ద్వారా రైతులు వేలు నమోదు చేసుకోవాలి తెలిపారు. రైతు సేవా కేంద్రంలో అన్ని రకాల ఎరువులను పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ పిఎసిఎస్ అధ్యక్షుడు మన్నెం రమణయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు వి రాకేష్ కుమార్‌రెడ్డి, పశువైద్య సహాయకులు షేక్ ఖాదర్ వలి, పంచాయతీ కార్యదర్శి కే గీత, గ్రామాల్లోని పెద్దలు పాల్గొన్నారు.

# చెకుముకి పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన చాకిచర్ల



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 4)**

మండలంలోని చాకిచర్ల ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలు -2025 లో భాగంగా జరిగిన పోటీలలో చాకిచర్ల ఉన్నత పాఠశాల జట్టు ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే జనార్ధన్‌రావు తెలియజేశారు. మంగళవారం చెకుముకి సైన్స్ సంబరాల కమిటీ ఆధ్వర్యంలో చాకిచర్ల పాఠశాలలో సైన్స్ విభాగంలో జరిగిన పోటీలలో చాకిచర్ల పాఠశాల జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఈ పోటీలలో మండలంలోని ఉన్నత పాఠశాల నుండి సైన్స్ జట్లు పాల్గొన్నాయి. విజయం సాధించిన చాకిచర్ల జట్టుకు బహుమతి ప్రధానం చేసి తరువాత చెకుముకి సంబరాల నూతన కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చెకుముకి సంబరాల నూతన కమిటీ అధ్యక్షులుగా చాకిచర్ల ప్రధానోపాధ్యాయులు కే జనార్ధన్‌రావు కార్యదర్శి, మహిళా కార్యదర్శిగా అలగాయపాలెం పాఠశాల ఉపాధ్యాయులు పి శరత్, డి నీరజలను గౌరవాధ్యక్షులుగా, భీమవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన కమిటీ ఎన్నికల అబ్జర్వర్ కందుకూరు నియోజకవర్గం జనవిజ్ఞాన వేదిక సభ్యులు కృష్ణ కుమార్ ప్రకటించారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ వాహనాలు నడపండి

**మీ గమ్యస్థానాలను సురక్షితంగా చేరుకోండి**

**ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలి**

**జిల్లా వ్యాప్తంగా 36 టీంలతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది**

**ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**










**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)**

ప్రజల భద్రత, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు , సుదూర ప్రయాణీకుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా పాఠశాల బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, లారీలు, వ్యాన్లు తదితర వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహనాలు పత్రలను పరిశీలించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రయాణీకులు సురక్షితంగా బయటపడేందుకు అవసరమైన భద్రతా పరికరాలు వాహనాల్లో ఉన్నాయా లేదా అనే అంశంపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించారు. అత్యవసర తలుపుల పనితీరు, గాజు బ్రేకర్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు వంటి అంశాలను కూడా తనిఖీ చేశారు. ప్రకాశం జిల్లా పోలీస్ విభాగం చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ ప్రజల్లో భద్రత పట్ల అవగాహన పెంపొందించడానికి, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వాహనదారులు కేవలం పోలీస్ తనిఖీల భయంతో కాకుండా, ప్రజల ప్రాణాల విలువను గుర్తించి, స్వచ్ఛందంగా భద్రతా నియమాలను పాటించాలని ఎస్పీ సూచించారు. పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల భద్రత విషయంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై జరిమానాలు విధించడం, భద్రతా లోపాలు ఉన్న వాహనాలను రోడ్లపై నడపకుండా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నో హెల్మెట్, సీటు బెల్ట్ లేకుండా డ్రైవింగ్, అతివేగం, ట్రిపుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలపై అవగాహన కల్పించాలని, లైసెన్స్ లేకుండా లేదా మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజల మరియు విద్యార్థుల ప్రయాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదారుల పై తాళ్లూరు ఎస్ఐ అనుచిత వ్యాఖ్యలు చేయుటం సరికాదు

**ఒంగోలు అంబేద్కర్ విగ్రహం ఎదుట తాళ్లూరు మాదిగలు నిరసన**

**కొమ్ము సుజన్ మాదిగ**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల పట్ల స్నేహపూరిత వాతావరణం కొనసాగించాలని, వారిని గౌరవించాలని పదేపదే రాష్ట్ర డిజిపి నుండి జిల్లా ఎస్పీ స్థాయి అధికారులు కింది ఎస్.ఐ.లకు పదేపదే చెబుతున్నప్పటికీ కూడా, దీనికి భిన్నంగా తాళ్లూరు ఎస్సై మల్లికార్జున స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదారులను అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు సుజన్ మాదిగ ఆరోపించారు. మంగళవారం ఒంగోలులో ప్రకాశం భవనం వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ఆధ్వర్యంలో, తాళ్లూరు గ్రామమంనకు చెందిన మాదిగలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుజన్ మాదిగ మాట్లాడుతూ, తాళ్లూరు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ మల్లికార్జున మాదిగ పల్లె యువకులను, కులం పేరుతో అసభ్య పదజాలంతో దూషించి, భయభ్రాంతులకు గురిచేసి అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.ఈనెల 1వ తేదీన డీజే సౌండ్ సిస్టం బాక్స్ పెండ్లి కార్యక్రమం వద్ద జరిగిన మ్యూజికల్ కార్యక్రమంలో, అక్కడ జరిగిన ఒక సంఘటన సాకుగా చూపించి, సౌండ్ సిస్టం నిర్వాహకుడు అనపర్తి సత్య వర్ధన్ రావు, వారి కుమారుడు విజయ్ లను పోలీస్ స్టేషన్ కు పిలిపించి, కులం పేరుతో నానా దుర్భాషలాడి వాళ్లని భయభ్రాంతులకు గురిచేసి,మిమ్మలను కేసు పెట్టి లోపల వేసిన అడిగే నాధుడే లేడు అంటూ, తాళ్లూరు ఎస్సై దూషణకు పాల్పడ్డాడం సరైన పద్ధతికాదు అని సుజన్ తెలియజేశారు. స్టేషన్లో కానిస్టేబుల్ బాబురావు సూత్రధారిగా వ్యవహరించి, తనకు గిట్టని వారిని ఎస్సై వద్దకు పిలిపించి, డబ్బులు వసూలు చేయటం ఆనవాయితీగా పెట్టి ఉన్నారని, ఆ కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆరోపించారు. ఈ సంఘటన తెలుసుకొని తాళ్లూరు మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు అనపర్తి సుబ్బారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు అనపర్తి ఆదాములు పెద్దలుగా స్టేషన్ కు వెళ్లి ఎస్ఐ ని వివరణ కోరగా, వారిని కూడా నానా దుర్భాషలాడటం జరిగిందన్నారు. ఒకపక్క రాష్ట్ర డిజిపి నుండి జిల్లా ఎస్పీ స్థాయి అధికారుల వరకు, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదారులను స్నేహపూర్వకంగా, అర్జీలు స్వీకరించాలని వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించరాదని పదే పదే చెబుతున్నప్పటికీ కూడా, పై అధికారుల ఆదేశాలను ఎస్ఐ మల్లికార్జున బేఖాతర చేస్తున్నారన్నారు. తాళ్లూరు ఎస్సీ మాదిగ పల్లెకి యువకులను పదేపదే పోలీస్ స్టేషన్ కు పిలిపిస్తూ, వారి పట్ల అనుచితంగా మాట్లాడుతూ బెదిరింపులకు గురి చేయటం సరికాదు అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్తామని సుజన్ తెలియజేశారు. ఎస్సై మల్లికార్జున తీరు పట్ల తాళ్లూరు ఎస్సీ మాదిగ పల్లె వాసులు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోరటి ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గర్నెపూడి యెహోను మాదిగ, ఎం ఎస్ పి ఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, పొగద్త నారాయణ, కే బుజ్జి, అనపర్తి కోటేశ్వరరావు, జాషువా, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 8న దరిశిలో సిఐటియు ప్రదర్శన బహిరంగసభను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం రమేష్ కార్మికులకు పిలుపు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 4)**

మంగళవారం పొదిలి మున్సిపల్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఐటియు ప్రకాశం జిల్లా 13వ మహాసభలు నవంబర్ 8 9 తేదీల్లో దర్శిలో జరుగుతున్నాయన్నారు. నవంబర్ 8న ఉదయం 10 గంటలకు దర్శి పట్నంలో ప్రారంభమయ్యే ప్రదర్శన, బహిరంగ సభకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ బహిరంగ సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగ్ రావు, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సుబ్బరావమ్మ,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు,సిఐటియు జిల్లా నాయకులు పాల్గొంటారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గం మీద దాడి చేస్తున్న నేపథ్యంలోఈ మహాసభల ప్రాధాన్యత పెరిగిందని కావున ప్రతి ఒక్కరు హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లు గా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. కార్పొరేట్ల దోపిడీకి తలుపులు బార్ల తెరుస్తూ కార్మికులను బలి చేస్తూ ఎనిమిది గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచారన్నారు. ప్రభుత్వాల విధానాల ఫలితంగా ఈ జిల్లాల్లో కార్మికులకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తున్న గ్రానైట్, డిజైన్ స్లేట్ పరిశ్రమలు సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయన్నారు. దీనివల్ల కార్మికుల ఉపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోతున్నారన్నారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి బి కోటేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ నాయకులు డి సుబ్బయ్య, కెవి నరసింహం, జి నాగేశ్వరరావు, డి కోటేశ్వరమ్మ, పి నాగేంద్రమ్మ పాల్గొన్నారు.



# ఆర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలి

**కలెక్టర్ పి రాజాబాబు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)

ప్రజాసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున, జిల్లాలోని అధికార యంత్రాంగం కూడా అదే దృక్పథంతో వ్యవహరిస్తూ పిజిఆర్ఎస్‌లో వచ్చే ఆర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తహసీల్దార్లు, ఎంపిడిఓలు, వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ, డ్వామా, డిఆర్‌డిఏ, మున్సిపల్ కమిషనర్‌లు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల పురోగతిపై సమీక్షించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. తొలుత పిజిఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, ప్రజాసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున, జిల్లాలోని అధికార యంత్రాంగం కూడా అదే దృక్పథంతో వ్యవహరించాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వస్తున్న అర్జీలలో సుమారు 70 శాతం మేర రెవెన్యూ సంబంధిత అంశాలపైనే వస్తుంటాయని, సంబంధిత రెవెన్యూ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోపు వచ్చిన ఆర్జీల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడమే కాక, వారి సమస్యను సావధానంగా విని నిబంధనల మేరకు సానుకూల విధానంలో పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమస్య పరిష్కారం అయిన తరవాత పరిష్కార విధానం, దరఖాస్తుదారుల సంతృప్తి చెందారా లేదా అన్న విషయాన్ని అధికారులు స్వయంగా ఫోన్ చేసి తెలుసుకోవాలని, అప్పుడే ప్రభుత్వ సేవలపై ప్రజలకు అనుకూల అభిప్రాయం ఏర్పడుతుందన్నారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖలకు సంబంధించి నష్టం వివరాలను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలన చేసి వెంటనే పంపాలని జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన ఈ పంట ప్రక్రియను కూడా నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి, పురపాలక శాఖల కు సంబంధించి దెబ్బతిన్న రోడ్లు, కల్వర్ట్స్ తదితర వివరాలను, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరగా పంపాలని జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. స్వర్ణ పంచాయతీల్లో భాగంగా గ్రామ పంచాయతీ నిర్వహించే ప్రతి ఆర్థిక లావాదేవీలు డిజిటల్ లావాదేవీల రూపంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో ఇంటి పన్నులను డిజిటల్ లావాదేవీల రూపంలో చెల్లించే సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రజలు ఈ సదుపాయాన్ని గ్రామీణ ప్రజలు వినియోగించుకునేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల పై ఎలాంటి పిర్యాదులు రాకుండా పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాలు వంద శాతం అమలు జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజలు ఎక్కడా త్రాగునీటికి ఇబ్బంది పడరాదని, అందుకనుగుణంగా సురక్షిత త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు పక్కాగా అమలు కావాలని జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఇటీవల సంభవించిన తుఫాన్ నేపథ్యంలో మరియు వర్షా కాలం అయినందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, గ్రామ స్థాయిలో సీజనల్ వ్యాధులుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వైద్యాదికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిఆర్డిఎ పిడి నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమీషనర్లు, డిఎల్‌డిఓ లు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, ఎపిఓలు, తదితరులు పాల్గొన్నారు.




## ముక్తి పథం భాగవతం

## భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ఎంవిఎస్ శాస్త్రి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)



భాగవతాన్ని నియమ నిష్ఠలతో పారాయణ చేయడంతోపాటు భాగవత కథలను విన్నా చదివినా అనంతమైన పుణ్యఫలం లభిస్తుందని పాపాలు నశిస్తాయని, మోక్షం కూడా ప్రాప్తిస్తుందని భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు మాజేటి వెంకట సుబ్బయ్య శాస్త్రి పేర్కొన్నారు. తిరుమల అల్లుతిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కొత్తపట్నం మండలం




అల్లూరులోని భ్రమరాంబా సమేత మల్లీశ్వరస్వామి వారి ఆలయంలో ఏర్పాటైన కార్తీక మాస ప్రవచన సప్తాహ కార్యక్రమంలో ఎంవిఎస్ శాస్త్రి పాల్గొని భాగవతం - భక్తి అనే అంశం పై ప్రసంగించారు. వేదవ్యాస మహర్షి సంస్కృతంలో రచించిన భాగవత పురాణాన్ని సహజ కవిగా పేరొందిన పోతన తెలుగులో రచించి శాశ్వత కీర్తిని సాధించుకున్నాడని పేర్కొన్నారు. భక్తి జ్ఞాన వైరాగ్య తత్వ మోక్షమనే అయిదింటి సమాహారమే భాగవతమని వెల్లడించారు. ప్రహ్లాద చరిత్ర వామన చరిత్ర గజేంద్రమోక్షం వంటి ప్రసిద్ధ గాథలను శాస్త్రి వివరించారు. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జిల్లా శాఖ ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ, విశ్వకళా భారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వరశర్మ, మల్లీశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు జెట్టి పట్టాభి రామిరెడ్డి, గౌరీకుమారి జెట్టి హరిశ్చంద్రారెడ్డి, రమాదేవి, తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. శివ సహస్రనామ పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ, భజన సంకీర్తనల ఆలాపన కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్తీకమాస ప్రత్యేక ప్రవచన కార్యక్రమాలలో భాగంగా బుధవారం సాయంత్రం ఏడు గంటలకు ఆరోగ్య రక్ష- కార్తీకం అనే అంశంపై ఎంవిఎస్ శాస్త్రిచే ప్రసంగ కార్యక్రమం జరుగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు కోరారు.



## ఘనంగా మండల స్థాయి చెకుముకి సంబరాలు

(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 4)

కంభం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బోర్డు స్కూల్ నందు జన విజ్ఞాన వేదిక మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కంభం మండల విద్యాశాఖ అధికారి 1 అబ్దుల్ సత్తార్ ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో మరియు సమాజాభివృద్ధిలో జన విజ్ఞాన వేదిక పాత్ర ఎనలేనిది అని కొనియాడారు. మండల శాఖ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ విద్య మరియు వైద్య రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. మండల శాఖ అధ్యక్షులు వరికుంట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలనలో జన విజ్ఞాన వేదిక ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ప్రధాన కార్యదర్శి నారపరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సైన్స్ పై మక్కువ పెంచుకోవాలన్నారు. చెకుముకి కన్వీనర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఇటువంటి పోటీ పరీక్షలలో విద్యార్థులు పాల్గొనడం ద్వారా తమ ప్రతిభను మెరుగుపరచుకోవచ్చు అన్నారు. అనంతరం జరిగిన మండల స్థాయి పోటీ పరీక్షలలో అన్ని పాఠశాలల నుండి 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో ప్రభుత్వ పాఠశాలల విభాగం నుండి వివిఎస్ జిల్లా పరిషత్ హై స్కూల్ (ఫర్ గర్ల్స్ )విద్యార్థినిలు హఫ్సాతస్లిమ్, హిమ శ్రీదేవి, ఆల్ఫాజ్ ఖాన్, ప్రైవేట్ పాఠశాలల విభాగం నుండి వాసవి విద్యానికేతన్ విద్యార్థులు అఖిలారెడ్డి, రిత్విక్, అనన్య, ప్రథమ స్థానంలో రాణించారు. అనంతరం ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులందరికీ బహుమతులు, సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. మండల స్థాయిలో ప్రాథమస్థానం సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయి పరీక్షకు హాజరవుతారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి మురళి, కోశాధికారి మస్తాన్, ఉపాధ్యక్షులు నాగేంద్రుడు, గఫూర్, పార్థుడు, కార్యదర్శులు అరుణ్ కుమార్, ఖుర్షిద, తమీమ్, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్‌లో మూడవ స్థానం సాధించిన రాకేష్ రణధీర్ యాదవ్‌కు ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 4)

మంగళగిరి నియోజకవర్గం రేవేంద్రపాడు గ్రామంలో జరిగిన అండర్-19 రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 79 కిలోల విభాగంలో తృతీయ స్థానం సాధించి పట్టణానికి, కళాశాలకు గౌరవం తెచ్చిన రాకేష్ రణధీర్ యాదవ్ గత నెల 24, 25, 26 తేదీల్లో జరిగిన పోటీలలో రాకేష్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. ఈ విజయాన్ని పురస్కరించుకుని కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామయ్య ఆధ్వర్యంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల అర్బన్ సీఐ వెంకటరమణ హాజరై రాకేష్ రణధీర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుకుని, మంచి ఉద్యోగాలు సాధించి సమాజంలో గౌరవ స్థానం సంపాదించాలి. రాకేష్ రణధీర్ చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో విజయం సాధించడం అభినందనీయం," అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుబ్బారావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## తెలిసి చేసిన, తెలియక చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సిందే

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)

తెలిసి చేసిన తెలియక చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సిందేనని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. మంగళవారం జిల్లా జైలులో ఖైదీలతో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తి న్యాయవాదిని నియమించుకోలేని ఖైదీలకు ఉచితంగా న్యాయవాదులను లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అనే పద్ధతిలో న్యాయవాదిని నియమించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అవసరమున్న ప్రతి ఒక్క ఖైదీ వినియోగించుకోవాలని తద్వార ఉచిత న్యాయ సహాయం పొందవచ్చున్నారు. అదే విధంగా విచారణలో ఉన్న ఖైదీలు కేవలం నేరం ఆరోపించబడిన వారేనని, న్యాయస్థానాలలో శిక్షలు ఖరారు అయ్యేవరకు వారు నేరస్తులు కారన్నారు. జిల్లా జైల్లోని స్టోర్ రూమును, వంటశాలను న్యాయమూర్తి పరిశీలించారు. జైలు శాఖ వారు ఖైదీలకు అందించే పదార్థాలలో నాణ్యత పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూనే పూర్తిగా అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి వీరరాఘవులు, జైలర్ మజ్జి అప్పలనాయుడు, డిప్యూటీ జైలర్ ఎలమందారావు, జైలు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ-పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

### సమావేశంలో పాల్గొన్న మాగుంట





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)

ఢిల్లీలోని పార్లమెంటు అనుబంధ భవనం మెయిన్ కమిటీ రూము బి - పిహెచ్ఏలో ఒంగోలు ఎంపి, గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (2025-26) చైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి కమిటీ సభ్యులతో కలసి ఉదయం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో "పట్టణ ప్రాంతాలలో త్రాగు నీరు" విషయానికి సంబంధించి పునరుద్ధరణ, పట్టణ పరివర్తనపై (అమృత్ పథకం) గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో సమీక్ష నిర్వహిందారు. ఈ సమావేశంలో ప్రతినిధులు చేసిన చూచనలను, కోరిన అంశాలను సంబందిత శాఖలకు సిఫార్సు చేసి, వాటిని అమలయ్యేటట్లుగా చూస్తానని వారితో మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.

## మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్ పోటీలో సత్తా చాటిన సన్ షైన్ విద్యార్థులు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 4)

చెకుముకి సంస్థ వారు మంగళవారం నిర్వహించిన మండల స్థాయి పోటీలో స్థానిక సన్ షైన్ విద్యార్థులు కోప్పుల హిమమౌళి, చీమలమర్రి సృంజాయ్, కళ్ళం మహీంద్రారెడ్డి మొదటి స్థానంలో నిలిచారు. జిల్లా స్థాయిలో పాల్గొనడానికి అర్హత సాధించారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్స్ సూరా వెంకటేశ్వరరెడ్డి, సూరా పద్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించండి

### తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 4)

తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కమిటీలో కార్యదర్శిగా అవకాశం కల్పించాలని కోరుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు యాదవ్‌ను మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. స్పందించిన అధ్యక్షులు శ్రీనివాసరావు యాదవ్ మాట్లాడుతూ యువతకు పార్టీ కమిటీలలో అవకాశం కల్పించేలా జాతీయ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి శాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు మోషే మీడియాకు తెలియజేశారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్‌ను కలిసిన వారిలో ఉలవపాడు మండల తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్, జమ్ములమూడి ప్రవీణ్ కుమార్, సంద్రపాటి సాగర్ కుమార్, తదితరులు ఉన్నారు.

# స్పెషల్ బ్రాంచ్, ఎస్సీ ఎస్టీ సెల్ కు డీఎస్పీలను నియమించాలి

### స్పెషల్ బ్రాంచ్ ని ప్రక్షాళన చెయ్యాలి

### దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)

ఎస్సీ, ఎస్టీ సెల్, స్పెషల్ బ్రాంచ్ లకు డీఎస్పీలను నియమించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళ వారం ఒంగోలు లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ, స్పెషల్ బ్రాంచ్ ని ప్రక్షాళన చేయాలన్నారు. గుంటూరు ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి స్పెషల్ బ్రాంచ్ సిఐ రాఘవేంద్రను వేకెన్సీ రిజర్వ్ పంపటాన్ని స్వాగతిస్తున్నామన్నారు. స్పెషల్ బ్రాంచ్ కు గతంలో మరియదాసు డిఎస్పీగా ఉన్నారని, ఆయన రిటైర్ అయ్యాక, డీఎస్పీ పోస్టు భర్తీ చేయ లేదన్నారు. స్పెషల్ బ్రాంచ్ సీఐగా సుదీర్ఘకాలం పనిచేసిన రాఘవేంద్ర జిల్లా ఎస్పీకి - ప్రజా ప్రతినిధులకు మధ్య, అలాగే జిల్లా ఎస్పీకి - ప్రజా సంఘాల నాయకులకు మధ్య, అలాగే జిల్లా ఎస్పీకి - బాధిత ప్రజలకు మధ్య దూరం పెంచాడన్నారు. గతంలో ఎస్పీ గ్రీవెన్స్ కు వెళ్లే ప్రతి బాధితుడి సమస్యను ఎస్పీ స్వయంగా తెలుసుకునే వారన్నారు. రాఘవేంద్ర స్పెషల్ బ్రాంచ్ సిఐగా వచ్చాక, గ్రీవెన్స్ ను కూడా సినిమా షూటింగ్లా మార్చేశారన్నారు. బాధితులను స్క్రీనింగ్ చేసి, వెనక్కి పంపుతున్నారన్నారు. ఎస్పీని కలవనివ్వడం లేదన్నారు. ఎంతమంది ప్రజలు ఎస్పీకి ఫోన్ చేసి నేరుగా తమ సమస్య చెప్పుకోగలరని నాగేంద్ర ప్రశ్నించారు. అలాగే ఎన్నడూ లేని విధంగా, రాజకీయ నాయకుల జోక్యంతో ఎమ్మెల్యే చెప్పిన వారికే స్పెషల్ బ్రాంచ్ లో పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. గతంలో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు ఆయా స్టేషన్లో పరిధిలో జరిగే ప్రతి చిన్న



సంఘటనను జిల్లా ఎస్పీ దృష్టిలో ఉంచేవారన్నారు. అయితే రాఘవేంద్ర స్పెషల్ బ్రాంచ్ సిఐ గా వచ్చాక, జిల్లా ఎస్పీ కంటే ముందు ఎమ్మెల్యేలకు రాజకీయ నాయకులకు సమాచారం వెళుతుందన్నారు. జిల్లా ఎస్పీకి సమాచారం తెలిసి నిర్ణయం తీసుకునే లోపే, రాజకీయ నాయకులు నిందితులకు మద్దతుగా వచ్చిన సందర్భాలు ఉన్నాయన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్పీ గా పనిచేసిన శ్రీకాంత్ స్పెషల్ బ్రాంచ్ సమచారం పోలీసు అధికారుల కంటే ముందు ఎమ్మెల్యేలకు తెలుస్తున్నదని బహిరంగంగా వ్యాఖ్యానించారన్నారు..ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రకాశం జిల్లాకు నూతనంగా వచ్చిన వెంటనే, పోలీసు అధికారుల పనితీరుపై దృష్టి పెట్టడం అభినందనీయమన్నారు. రాజకీయ నాయకులు జోక్యం చేసుకుంటే గాని, రాఘవేంద్రను ఎస్పీ కార్యాలయం నుంచి కదిలించలేకపోయారన్నారు. అలాగే గతంలో ఎస్సీ ,ఎస్టీ సెల్ కు ఇద్దరు డిఎస్పీలు ఉండేవారని, ఇప్పుడు ఆ పోస్టులు ఉన్నప్పటికీ, అధికారులు మాత్రం లేరన్నారు. ఎస్సీ ఎస్టీ సెల్ కు సర్కిల్ ఇన్ స్పెక్టర్ నియమించిన ప్రభుత్వం, ఎస్సీ ఎస్టీ కేసులను విచారించాల్సిన ప్రాథమిక అర్హత కలిగిన డీఎస్పీ ని నియమించకపోవడం తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు, ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలుకు చేస్తున్న ద్రోహానికి నిదర్శనం అన్నారు. పోస్టింగులు లేని అధికారులకు పోస్టింగులు ఇచ్చేదానికి ఎస్సీ ఎస్టీ సెల్లును ఉపయోగించుకుంటున్నారే తప్ప, ఎస్సీ ఎస్టీ కేసులను పారదర్శకంగా, వేగవంతంగా విచారించేందుకు డిఎస్పీలను మాత్రం నియమించడం లేదన్నారు. ఎస్సీ ఎస్టీ సెల్లులకు డీఎస్పీలను నియమించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తోపాటు, హెూం మినిస్టర్ వంగలపూడి అనితకు విజ్ఞప్తి చేసామన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డిఎస్పీ లను నియమించాలని ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రకాశం జిల్లాలో ఎస్సీ ఎస్టీ సెల్లుకు, అలాగే స్పెషల్ బ్రాంచ్ కు డిఎస్పీలను నియమించాలన్నారు.

# జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 4)

ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా మాచర్ల పట్టణంలో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ కార్యక్రమంను అర్బన్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ విద్యార్థులతో కలిసి బస్టాండ్ సెంటర్ వద్ద జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీసులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటరమణ మాట్లాడుతూ నా దేశం యొక్క ఐక్యత, సమగ్రత మరియు భద్రతను కాపాడడానికి నాకు నేనుగా అంకితమవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఇదే సందేశాన్ని నా తోటి దేశస్థులతో పంచుకుని, వ్యాప్తి చేయడానికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను," అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనంతకృష్ణ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని జాతీయ ఐక్యతకు అంకితభావాన్ని వ్యక్తం చేశారు.



# స్వయం సమృద్ధి భారత్ లక్ష్యంతో ముందుకు పోవాలి




(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 4)

మంగళవారం పొదిలి పట్టణంలో పొదిలి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర్ భారత్ (స్వయం సమృద్ధి భారత్) కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటా స్వదేశీ - ఇంటింటా స్వదేశీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు హానం ఆశారావు, జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. హానం ఆశారావు, తమ ప్రసంగంలో ప్రసంగంలో స్వదేశీ పరిజ్ఞానంతో భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ ద్వారా మన శత్రువులను కోలుకోలేని దెబ్బతీసి మన దేశాన్ని కాపాడిన విధంగా, మన దేశ సరిహద్దు లోపల మనమందర కలిసి స్వదేశీ పరిజ్ఞానంతో, స్వదేశీ మంత్రంతో, భారతదేశ ఆర్థిక వ్యవస్థను



పటిష్ట పరిచి దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిర్మాణం చేయాలన్నారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ప్రసంగిస్తూ మన అందరిదీ ఒకటే మంత్రం, ఓకల్ ఫర్ లోకల్ ఒకటే మార్గం ఆత్మ నిర్భర భారత్, ఒకటే లక్ష్యం వికసిత భారత్ ఈ భావనతో మనం గర్వంగా ముందుకు కదలాలి అంటూ, మన జీవితంలో "పండగ" ఏదైనా మనం మరచిపోకూడని "పదం" "స్వదేశీ" వస్త్రాలు, అలంకరణ వస్తువులు, బహుమతులు మన అవసరం ఏదైనా సరే ఈ దేశంలో తయారయ్యే వాటికే అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. స్వదేశీ మన నిత్య జీవన విధానంగా మారాలన్నారు. ప్రభుత్వానికి మనమందరము సంపూర్ణంగా మద్దతు తెలియజేయాలని వోకల్ ఫర్ లోకల్ స్వదేశీ విధానంతో వికసిత భారతాన్ని నిర్మించాలని కోరారు. ఈ



సందర్భంగా పొదిలి పట్టణంలో ర్యాలీ నిర్వహించి, పట్టణ ప్రధాన కూడలిలో రోజువారి జీవితంలో సాధ్యమైనంత వరకు భారతీయ ఉత్పత్తులనే ఉపయోగిస్తానని, పర్యావరణ హితమైన స్వదేశీ వస్తువులను వినియోగిస్తానని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. తదుపరి పట్టణ విపణివీధులలో ప్రతి ఇంటా స్వదేశి- ఇంటింటా స్వదేశీ స్టిక్కర్లు (అతుకు పత్రాలు) ఇళ్లకు అంటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు మువ్వల పార్థసారథి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్, బిజెపి పొదిలి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ మహమ్మద్ భాష, జిల్లా మాజీ వైస్ ప్రెసిడెంట్ రావులపల్లి నాగేంద్ర, సీనియర్ నాయకులు నూతక్కి నాగేశ్వరరావు, బిజెపి పట్టణ మైనారిటీ ప్రధానకార్యదర్శి రఫీ, భాష, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ పోటీ పరీక్షలకు ఎంపికైన చెన్నారెడ్డిపల్లి జడ్పీ విద్యార్థులు







**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 4)**
జన విజ్ఞాన వేదిక తర్లుపాడు మండలశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పోటీ పరీక్షలను మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగినది. ఈ పోటీ పరీక్షలకు మండలంలో ఉన్న 10జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.మండల స్థాయి జరిగిన చెకుముకి పోటీ పరీక్షలు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుముత్తోజు సుధాకర్అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ పోటీ పరీక్షలలో చెన్నారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కే సాయి కుమార్‌రెడ్డి, చెరుకుల దివ్యశ్రీ, గడ్డం గాయత్రిల టీం ప్రతిభను చాటి మొదటి స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం పొందారు. తాడివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానం పొందారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు విప్లవ కుమార్, పి కోటి మోహన్లు కలిసి సంయుక్తంగా మాట్లాడుతూ మండల స్థాయి పోటీలో గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ నెలలో జిల్లా స్థాయిలో నిర్వహించబోయే చెకుముకి పోటీలో పాల్గొనవచ్చున్నారు. ఈ కార్యక్రమ అధ్యక్షుడు ముత్తోజు సుధాకర్ మాట్లాడుతూ ప్రాచీన కాలంలో సైన్స్ పరిజ్ఞానం లేకనే ఉన్నత స్థాయికి ఎదగలేకపోయారన్నారు. ప్రస్తుత అధునాతన కాలంలో సాంకేతిక పరిజ్ఞానంతో వినూత్నంగా అన్ని రంగాలు అభివృద్ధి పదంలో నడుస్తున్నాయన్నారు. ప్రస్తుతం విద్యార్థులు విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల మమకారాన్ని ఎలా అలవర్చుకోవాలి, శాస్త్ర సాంకేతికరంగాల్లో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు ఎలా గుర్తించాలో అనే విషయాల పై విద్యార్థులకు చక్కగా వివరించారు. అనంతరం నిర్వహించిన చెకుముకి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు గ్రంథపాలకుడైన సుబ్బారెడ్డి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులైన ప్రదీప్ కుమార్, నాగేంద్ర, శ్రీనివాసులు, హుస్సేనయ్య, సంజీవ్ కుమార్, రమణ, వెంకటేశ్వరరెడ్డి, జి శ్రీనివాసులు, అచ్యుతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులను డిజిటల్ లావాదేవీల రూపంలో చెల్లించే సదుపాయాన్ని వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)**
గ్రామాలలో ఇంటి పన్నులను డిజిటల్ లావాదేవీల రూపంలో చెల్లించే సదుపాయాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ పోస్టరును మంగళవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన ఆవిష్కరించారు. ఇంటి పన్ను చెల్లింపు విధానంలో పారదర్శకత, వేగం, కచ్చితత్వాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది అన్నారు. స్థానిక సంస్థల్లో పారదర్శకతను పెంచేందుకు అమలు చేస్తున్న ఈ విధానాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## రాజకీయ కక్ష నేపథ్యంలోనే బిఎస్ఎన్ఎల్ షాపింగ్ కాంప్లెక్స్ మూత

### బుర్రా మధుసూదన్ యాదవ్



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 4)**
కందుకూరు లోని బిఎస్ఎన్ఎల్ షాపింగ్ కాంప్లెక్స్ వ్యవహారంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ కి తీవ్ర అన్యాయం జరుగుతోంది. రెండేళ్ల నుంచి కాంప్లెక్స్ లో పదిమంది షాపులు నిర్వహించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. అయితే ఉన్నట్టుండి ఈరోజు మున్సిపల్ అధికారులు, పోలీసులను భారీగా మోహరించి బలవంతంగా షాపులను ఖాళీ చేయించడం దుర్మార్గమైన చర్య. కాంప్లెక్స్ ను ఖాళీ చేయించడం వల్ల ఆ కుటుంబాలన్నీ రోడ్డున పడ్డాయి. ఈ విషయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. కందుకూరి నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలకు అంతులేకుండా పోతుంది. మా పార్టీ ముస్లిం నాయకుడైన రఫీని వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టడానికి అధికార పార్టీ ఎమ్మెల్యే పన్నిన కుట్రగా అర్థమవుతోంది. అధికార పార్టీ అక్రమాలను ప్రశ్నిస్తూ, నిరంతరం పోరాటం చేసే రఫీని టార్గెట్ చేసి, ఆర్థికంగా మానసికంగా దెబ్బతీయడానికి స్థానిక ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రఫీకి అండగా ఉంటుంది. అవసరమైతే రఫీ పక్షాన పోరాడడానిక సిద్ధంగా ఉన్నాము. న్యాయాన్యాయాలు పరిశీలించి ముందుకు పోవాలే తప్ప, అధికార పార్టీ చెప్పినట్లు నడుచుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు పడతారని అధికారులను హెచ్చరిస్తున్నామన్నారు.

## వాహన తనిఖీలు చేపట్టిన సీఐ మల్లికార్జున



**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 4)**
ప్రకాశంజిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై మంగళవారం స్థానిక సీఐ మల్లికార్జున వాహన తనిఖీలు చేపట్టారు. వాహన సంబంధిత ధ్రువపత్రాలు పరిశీలించడంతో పాటు వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిఐ డ్రైవర్లకు వివరించారు.
వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించాలన్నారు. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## లుంజల మరియమ్మ మృతికి మాజీ ఎమ్మెల్యేలు అన్నా, జంకే, కేపీ ఘన నివాళులు







**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 4)**
మార్కాపురం మండలం కొండేపల్లి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. గ్రామానికి చెందిన లుంజల మరియమ్మ (70) అనారోగ్యంతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా వెంకట రాంబాబు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ పెద్దకొండారెడ్డిలు వెంటనే కొండేపల్లికి చేరుకుని మరియమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్నా రాంబాబు మాట్లాడుతూ మరియమ్మ సాదాసీదా జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కుటుంబ సమేతంగా ఆమె చూపిన మానవతా విలువలు ఎల్లప్పుడూ స్మరణీయంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు ఆమె కుమారులు మాజీ ఎంపీపీ లుంజల మాలకొండయ్య, లుంజల శేఖర్, లుంజల అరుణ్‌లను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆమె అంతిమయాత్రలో గ్రామం మొత్తం ఒకటై నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు, బంధుమిత్రులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై మరియమ్మకు ఘనమైన తుది వీడ్కోలు పలికారు.

## వినుకొండ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**వరద బాధితులకు సేవలు అందించిన అధికారులకు అభినందనలు**

**ప్రతి ఇంటిపై సోలార్ పెట్టించాలి**
**ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు చేయించాలి**
**ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**







**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, నవంబర్ 4)**
వినుకొండ నియోజకవర్గ ప్రజలకు అధికారులు, ఉద్యోగులు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరారు. మంగళవారం చీఫ్ విప్ కార్యాలయంలో వినుకొండ నియోజకవర్గ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మొంధా తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో నష్టం జరిగిందని, ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు సమర్ధవంతంగా పనిచేసే వరద ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించి తగిన సేవలు అందించడం అభినందనీయమన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు నియోజకవర్గంలోని గ్రామాల్లో పంటలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి యాప్ లో అప్లోడ్ చేసి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందన్నారు. వర్షం ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు వరగటం, ట్రాన్స్ఫార్మర్ల వద్ద షార్ట్ సర్క్యూట్, విద్యుత్ పోల్స్ విరిగిపోవడం లాంటి సంఘటనలు జరిగి ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోగా యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి విద్యుత్ శాఖ అధికారులు సమస్యను పరిష్కరించాలని కొనియాడారు. రెవిన్యూ, మున్సిపాలిటీ,ఎలక్ట్రికల్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, పశుసంవర్ధక శాఖ, ఆర్టీసీ వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు సిబ్బంది స్పందించి తుఫాన్ సమయంలో ప్రజలకు మంచి సేవలు అందించారని అన్నారు. గ్రామాల్లో అంటూ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య మెరుగు చర్యలు తీసుకోవాలని చీఫ్ విప్ చీఫ్ జీవి ఆదేశించారు. మూగజీవాలకు వ్యాధులు రాకుండా పశుసంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, వైద్య అధికారులు సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు కూటమి ప్రభుత్వం ఉచితంగా కరెంటు ఇస్తుందని వరులు అవగాహన పెంపొందించి ఉచిత కరెంటు మీటర్లు ఏర్పాటు చేయాలన్నారు. నివేషణ స్థలాలకు దరఖాస్తులు చేసిన వారికి రెవిన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేయాలని, నివేషణ స్థలం లేని వారిని గుర్తించి ప్రతి ఒక్కరితో ఇంటి స్థలం దరఖాస్తులు పెట్టించాలని, స్థలం ఉన్న వాళ్లకు పట్టాలు ఇచ్చి హౌసింగ్ కి దరఖాస్తు పెట్టించాలని కోరారు. నియోజకవర్గంలో పట్టాదారు పాస్ పుస్తకాలకు దరఖాస్తులు 6000 పెండింగ్లో ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్లను ఆదేశించారు. సూర్య ఘర్ పథకం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని, సూర్య ఘర్ పేదలకు ఆదాయ వనరు అని తెలిపారు. అధికారులు ప్రజల్లో అవగాహన పెంపొందించి ప్రతి ఇంటికి సోలార్ సిస్టమ్స్ ను పెట్టించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఉద్యాన పంట సాగును ప్రోత్సహించాలని, 17వేల ఎకరాల హార్టికల్చర్ పండ్లను వేసేందుకు రైతులను సిద్ధం చేసిన అధికారులను ఆయన అభినందించారు. అనంతరం మొంధా తుఫాను బాధ్యతలకు మెరుగైన సేవలందించిన ఉత్తమ అధికారులను ఆయన సన్మానించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు నుండి సింగరాయకొండకు రేపటి నుండి నైట్ బస్సులు ప్రారంభం






**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 4)**
కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల ప్రకారం కందుకూరు నుండి సింగరాయకొండకు గతంలో ఉన్న నైట్ సర్వీస్ బస్ తిరిగి ప్రారంభించుచున్నట్లు డిపో మేనేజర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ బస్ రాత్రి 9 గంటల నుండి సింగరాయకొండ – కందుకూరుకు, సింగరాయకొండలో నిలిచే రైల్వే టైమింగ్స్ ప్రకారం నడపడం జరుగుతుందన్నారు. కావున కందుకూరు ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# గ్రామీణ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే మా ప్రభుత్వ లక్ష్యం

**డివిజన్ స్థాయి అండర్ 14, 17**
**బాల బాలికల క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి**
**తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి పేద విద్యార్థి చదువుకునే అవకాశం**
**క్రీడాకారుల కోసం సొంత నిధులతో భోజన సదుపాయాలను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఇంటూరి**

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 4)**

గ్రామ స్థాయిలోని క్రీడాకారులలో ప్రతిభను గుర్తించి వారిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని బాలుర హైస్కూల్ గ్రౌండులో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమన్వయంతో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి అండర్–14, అండర్–17 బాల బాలికల క్రీడా పోటీలను మంగళవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే ముందుగా క్రీడల్లో పాల్గొనటానికి ఐదు మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఇక్కడ జరిగిన క్రీడలలో సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి స్కూల్లో చదువుకునే విద్యార్థులలో క్రీడల ప్రతిభను వెలికితీసి వారిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడం మా కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా, క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ, క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, వసతులు కల్పించడంలో సీఎం నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలియజేశారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడలేని స్థితిలో ఉండగా, ప్రస్తుతం ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకువస్తున్న సంస్కరణల వలన విద్యా ప్రమాణాలు పెరుగుతున్నాయని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనాన్ని అందించడం, విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని పేర్కొన్నారు. గత వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని , కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రతి పేద విద్యార్థి చదువుకోవాలని లక్ష్యంగా పెట్టుకొని 'తల్లికి వందనం' పథకం ద్వారా ప్రతి చదువుకునే విద్యార్థికి వారి తల్లుల ఖాతాలో రూ.15,000లు జమ చేసిందని గుర్తు చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు స్కూల్ కిట్‌లు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడమే కాకుండా, వారి భవిష్యత్తు బలపడే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడా పోటీలు ప్రారంభించడానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి కాలేజీ విద్యార్థులు, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, ప్రజలు మరియు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. క్రీడ పోటీలకు విచ్చేసిన క్రీడాకారుల కోసం ఎమ్మెల్యే స్వయంగా సొంత నిధులతో భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, డివిజన్ స్థాయి స్కూల్ ఫెడరేషన్ క్రీడాకారులు అధ్యక్షులు యు సుబ్రమణ్యం, ఎంఈఓలు సుబ్బారెడ్డి, శర్మ, గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ద్వారకా రాణి, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు టి. సుబ్బారావు, పిడికిటి వెంకటేశ్వర్లు, బాయ్స్ హై స్కూల్ గర్ల్స్ హైస్కూల్ టీచర్లు, క్రీడాకారుల తల్లిదండ్రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.










# సంగమేశ్వర స్వామి దేవాలయం వద్ద భద్రతా ఏర్పాట్లు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 4)**

మండలంలోని చెన్నిపాడు గ్రామ శివారులోని శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయం వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ ప్రాంగణం చుట్టూ ఎస్ఐ అనూక్ ఈ సారి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. దేవాలయ ప్రాంగణంలో ఉన్న పాలేరు వాగులో నీరు ఎక్కువ లోతు ఉన్న కారణంగా లోతట్టు ప్రదేశాలను గుర్తించి సదరు ప్రదేశంలోకి భక్తులను వెళ్లకుండా బారికెట్లు నిర్మించి లోతట్టు ప్రాంతాల వద్ద పోలీస్, రెవెన్యూ సిబ్బందిని నియమించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. పోలీసులు నిర్ణయించిన సురక్షిత ప్రదేశాల వద్ద భక్తులు స్నాన ఘట్టాలు చేసే విధంగా మహిళా సిబ్బందిని నియమించారు. మెడికల్ క్యాంప్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అవుట్ పోస్టు పోలీసు వారిని కూడా నియమించడం జరిగింది.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీల్లో మండలంలో ఫస్ట్ ప్లేస్ సాధించిన కొండమూరి కళ్యాణ్ రామ్





**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, నవంబర్ 4)**

మద్దిపాడు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీల్లో పెద్దకొత్తపల్లి జడ్పీహెచ్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న అంజయ్య నగర్ కి చెందిన కొండమూరి కళ్యాణ్ రామ్ మండల స్థాయిలో ఫస్ట్ ప్లేస్ సాధించాడు. ఫస్ట్ ప్లేస్ సాధించిన కళ్యాణ్ రామ్ ని జడ్పీహెచ్ స్కూల్ హెడ్మాస్టర్ వసంత కుమారి, శ్రీనివాసరావు, సమీర్, అంకబాబు, స్కూల్ సిబ్బంది అభినందించారు. ఇంకా మంచి స్థాయిలో ఎదగాలని కోరారు. అలాగే టీం సభ్యులు లోకేష్, ఊహప్రియని స్కూల్ సిబ్బంది అభినందించారు.

# నవంబర్ 4 నుండి ఉలవపాడుకు సూపర్ లక్సరీ బస్సులు

**ఆర్టీసీ జోనల్ చైర్మన్‌కు ఉలవపాడు ప్రజల తరపున కృతజ్ఞతలు**




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 4)**

మండల కేంద్రమైన ఉలవపాడుకు మంగళవారం నుండి విజయవాడ, నెల్లూరు సూపర్ లగ్జరీ బస్ లు నడవనున్నాయి. ఇటీవల ఉలవపాడు కు నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి వచ్చారు. బస్ స్టేషన్ ను పరిశీలించారు. బిజెపి తరపున జోనల్ చైర్మన్‌గా ఎంపిక అయిన అతనిని స్థానిక బిజెపి నాయకులు, గ్రామ పెద్దలు తీసుకువచ్చి చూపించారు .ఆయన బోర్డు మీటింగ్‌లో మాట్లాడి ఉలవపాడుకు సూపర్ లక్జరీ బస్‌లకు స్టాపింగ్ ఇచ్చారు. సక్రమంగా వస్తున్నాయా లేదా చూడడానికి పాత బస్ స్టాండ్ లో కంట్రోలర్ ని కూడా నియమించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో బస్‌స్టాండ్ కూడా సిద్ధం కాబోతుందని సురేష్‌రెడ్డి తెలిపారు.

# శ్రీగిరిలో కార్తీకమాస ప్రత్యేక కార్యక్రమాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక కార్యక్రమాలు మంగళ వారం సాయంత్రం అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. వైఖానస ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, అగ్ని ప్రతిష్ఠ, కుంభ నివేదనం, ఉక్త హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలూరు జై శంకర్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు, భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అంద చేశారు.

**బుధవారం జరుగు కార్యక్రమ వివరాలు :** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ నెల 5వ తేదీ బుధవారం ఉదయం 7.30 గంటలకు కుంభ పూజ, పూర్ణాహుతి, 9.30 నిమిషాలకు శ్రీవారికి అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం, సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు కార్తీక దీపోత్సవం జరుగుతాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.





# బండ్లమూడి మాదిగ పల్లె పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 4)**

చీమకుర్తి మండలం బండ్లమూడి మాదిగ పల్లి పై దాడి చేసి శ్రీనివాస్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని ప్రకాశం జిల్లా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం కనిగిరిలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువైందని సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గమైన పిఠాపురంలో దళితులను గ్రామ బహిష్కరణ చేస్తే పట్టించుకోలేదు నేడు మాదిగ పల్లె కర్రలతో కత్తులతో దాడి జరిగిందని ఇది ఎంత మాత్రం సహించరానిదని శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి ఇతర పెత్తందారులు చెందిన గొర్రెలు ధ్వంసం చేస్తే దానిపై మాదిగ పల్లె చెందిన వారు ఫిర్యాదు చేయగా సిఐ కానిస్టేబుల్ ను పంపించి ఎంక్వయిరీ చేస్తుండగా కానిస్టేబుల్ సమక్షంలోనే మాదిగ పల్లెపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని దీనిని సుమోటోగా స్వీకరించి వెంటనే వారిని అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదుచేయాలని స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దేశంలో ఇటువంటి అల్లర్లు ఏదో ఒక మూలన జరుగుతున్నాయని మేధావులు కులం ఎక్కడుంది స్వతంత్ర భారతదేశంలో కులం లేదంటూ పెద్దపెద్ద సూక్తులు చెబుతున్నా మేధావులకు ఇది కనువిప్పు కావాలని దాడి చేసిన వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# దళితులకు వైద్య విద్యను దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు**




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 4)**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణలో భాగంగా ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి.కామరాజు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి దళితులంటే చులకన భావంతో చూస్తుందని వారికి రాజ్యాంగం కల్పించిన ఉచిత విద్య వైద్యాన్ని ప్రైవేటు పరం చేసి పేదలను వైద్య విద్యకు దూరం చేయాలని ప్రయత్నిస్తుందని అన్నారు. పేదలను దళితులను చదువులకు దూరం చేయుట ద్వారా ఎస్సీలను సామాజికంగా అనుచి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల ఆరోగ్యం సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టారు. ఆయన తనయుడిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలో తీసుకువచ్చి పేదలకు కార్పొరేట్ ఉచిత వైద్యాన్ని అందుబాటులో తీసుకురాటానికి చేస్తే కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేస్తుందని అన్నారు. వైద్య విద్యను ప్రైవేటుపరం చేయొద్దని ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నియోజకవర్గంలో సంతకాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటీకరణ ఆపి వరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు.కార్యక్రమానికి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు దగ్గుమాటి కోటయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఇంచార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ నాయకత్వంలో ప్రైవేటీకరణ వ్యతిరేకంగా సేకరిస్తున్న సంతకాలను గవర్నర్కు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముప్పవరపు కిషోర్, గేరా మనోహర్, యరమాల నాగభూషణం, పల్నాటి చెన్నయ్య,నన్నం పోతురాజు, పులి రమేష్, వెలిచెర్ల ధనకోటి, వెలిచెర్ల చంద్రశేఖర్, బిల్లా రమణయ్య,ఉచ్చులూరి రవీంద్ర, బద్దిపూడి జయరావు, తాటిపర్తి రమేష్, చనమాల కోటేశ్వరరావు, యారమాల రాజా, గౌడపేరు ఆనందరావు, ఇర్మియ, ప్రసన్న కుమార్, దేవరకొండ ఆదిలక్ష్మి, తుళ్లూరి ఆదిలక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

